వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
గురువారం 4, మే, 2023 16 పేజీలు

## కార్యకర్తలు కారు.. మీరందరు బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు



మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు 16లో..

# పెళ్లి ముహూర్తాలకు.. వేళాయే..!

**మోగనున్న మేళ తాళాలు**

**కొనుగోలుదారులతో దుకాణాల్లో సందడి**




2లో..

వరంగల్ కల్చరల్, ప్రభాతవార్త :

ఏప్రిల్ మాసంలో మూఢాలు కావడంతో నెల రోజులు శుభకార్యాలు నిలిచి పోయాయి. కాగా నేటి నుంచి మంచి రోజులు ఉన్నాయి. దీంతో శుభముహూర్తాలకు శ్రీకారం చుడుతున్నారు. వివాహాలతో పాటు నూతన ఇళ్ల నిర్మాణం, ఉపనయనాలు, గృహప్రవే శాలు తదితర శుభ కార్యక్రమాలు




## మహాజాతరకు ముహూర్తం ఖరారు



2లో..

- తేదీలు ఖరారు పూజార్ల సంఘం
- గద్దెల ఆవరణలో సమావేశమైన దేవతల పూజారులు
- వచ్చే ఏడాది 2024 ఫిబ్రవరిలో 21,22,23,24 తేదీలలో నాలుగు రోజులు పండుగ
- పూజార్ల సంఘం అధ్యక్షుడు జగ్గారావు ఆధ్వర్యంలో సమావేశం
- దేవతలకు పూజార్లు మొక్కులు చెల్లింపు
- పూజార్ల సమస్యలు పట్టించుకోవాలని కలెక్టర్‌కు వినతి

తాడ్వాయి, ప్రభాతవార్త :

వచ్చే ఏడాది మహా జాతరకు ఏడాది ముందే పూజార్లు జాతర తేదీలను వెల్లడించారు. మాఘశుద్ధ పౌర్ణమి రోజున ఈ పండుగను నిర్వహించేందుకు పూజార్లు నిర్ణయించారు. వచ్చే ఏడాది 2024 ఫిబ్రవరిలో తేదీ 21,22,23,24 రోజులలో జాతర తేదీలను ప్రకటించారు. ఏడాదికి ముందుగానే మాఘశుద్ధ పౌర్ణమి రోజున జాతరను నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పూజారులు బుధవారం రోజున జాతర ప్రాంగణంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జాతరకు ముందస్తుగానే ఏడాదికి ముందుగానే జాతర తేదీలను ప్రకటిస్తే భక్తులకు కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు వీలు కలుగుతుందని జిల్లా కలెక్టర్ కృష్ణఆదిత్య తెలిపారు. ఈ క్రమంలో పూజార్లందరూ సమావేశమై తేదీలను ప్రకటించారు.

# మహాజాతరకు ముహూర్తం ఖరారు





(మొదటి పేజీ తరువాయి..)

**జాతర తేదీలను ప్రకటించిన పూజారులు**

ప్రతిసారి కూడా జాతర తేదీలను ఆరు నెలల ముందుగానే ప్రకటించేది. కానీ 2024 సంవత్సరానికి గాను మహాజాతరకు ముందుగా జాతర తేదీలను ప్రకటించారు. ఎందుకంటే భక్తుల సౌకర్యం కోసం చేపట్టే పనులు తూ .. తూ .. మంత్రంగా చేసి చేతులు దులుపుకుంటున్నారు. అభివృద్ధి పనులన్ని నాణ్యత లేకుండ చేసి చేతులు దులుపుకుంటున్నారు. దీంతో రోడ్ల పనులు నాణ్యత లేకుండడంతో భక్తులకు ఇబ్బందులు కలుగుతున్నాయి. ఈ క్రమంలో ఏడాది ముందుగానే జాతర తేదీలను ప్రకటిస్తే చేపట్టే పనులు పటిష్టంగా చేస్తారని జిల్లా కలెక్టర్ సూచనల మేరకు తేదీలను ముందుగానే ప్రకటించినట్లు పూజారులు తెలిపారు. అయినప్పటికి ఆయా శాఖ అధికారులు ప్రతిపాదనలు పంపించినట్లు అయితే ముందుగానే నిధులను మంజూరు చేసేందుకు అవకాశం ఉంటుందని పూజారులు తెలిపారు. అందుకు గాను అధికారులు చొరవ తీసుకుని తమ తమ ప్రతిపాదనలను ముందుగానే జిల్లా కలెక్టర్‌కు నివేదికలను పంపించాలని కోరారు.

**జాతరకు ముందుగానే అధికారులు అప్రమత్తం కావాలి**

వచ్చేఏడాది ఫిబ్రవరిలో జరిగే మహాజాతరకు ఆయా శాఖ అధికారులు పనులు చేపట్టేందుకు అప్రమత్తం కావాలని భక్తులు కోరుతున్నారు. వారం రోజుల క్రితం నుండి ఆయా జిల్లాల నుండి పొరుగు రాష్ట్రాల నుండి భక్తులు వేలాదిగా తరలివస్తున్నారు. సౌకర్యం లేకుండా ఇబ్బందులు పడుతున్నారు. మహాజాతరకు ముందుగానే పనులు చేపట్టేందుకు పూజారులు తమ తమ షెడ్యూల్డ్‌ను ప్రకటించినందుకు ఆయా శాఖ అధికారులు ప్రభుత్వానికి తమ ప్రతిపాదనలను పంపిస్తే బాగుంటుందని అన్నారు. పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో పూజారులు, సిద్దబోయిన మునేందర్, ముక్కెర కృష్ణ, ముక్కెర రమేష్, సిద్దబోయిన సమ్మయ్య, సిద్దబోయిన బోజారావు, సిద్దబోయిన జనార్ధన్, బయ్యక్కపేట పూజారులు చందా రఘుపతి, చందా గోపాల్‌రావు, చందా కళ్యాణ్‌రావు, చందా గోవర్ధన్, గోవిందరాజు పూజారులు కాక వెంకటేశ్వర్లు, కాక భుజంగరావు, పగిడిద్దరాజు పూజారులు,పెనుక ప్రభాకర్, పెనక వెంకటేశ్వర్లు, సారలమ్మ పూజారులు కాక సారయ్య, కాక శ్యాంకుమార్, తదితరులు పాల్గొన్నారు. ఎండోమెంట్ అధికారులు రాకపోవడంపై పూజారులు అంతా అసంతృప్తిని వ్యక్తం చేశారు.



# రాష్ట్రంలోనే మోడల్ స్టేడియంగా రూపాంతరం

## ఖమ్మం జిల్లాకు ఖ్యాతిగా నిలిచిన మినీ స్టేడియం

**ఖమ్మం, మే 2, ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లాలోని కల్లూరులో నిర్మించిన మినీ స్టేడియం రాష్ట్రంలోనే మోడల్ స్టేడియంగా రూపుదిద్దుకుంది. క్రీడలకు అనుగుణంగా రీ డిజైన్ చేసి, తక్కువ ఖర్చుతో ఎక్కువ క్రీడలకు ప్రాంగణాలు ఏర్పాటు చేసి జాతీయ స్థాయి క్రీడా ప్రాంగణంగా తీర్చిదిద్దడం జరిగింది. రూ. 3.40 కోట్లు ఖర్చుతో ఇట్టి స్టేడియాన్ని నిర్మించారు. మినీ స్టేడియంను రికార్డు సమయంలో అనగా 10 నెలల కాలంలో పనులు పూర్తి చేసి క్రీడాకరులకు అందించడం జరిగింది. బాక్సింగ్‌లో అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన తెలంగాణకు చెందిన నిఖత్ జరీన్ పేరు చిత్ర పటంతో స్టేడియాన్ని ఆకర్షణీయంగా రూపుదిద్ది, క్రీడాకారులకు ప్రేరణగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మినీ స్టేడియంలో చాలా ప్రత్యేకతలు ఉన్నాయి. జిల్లాలో మొట్టమొదటి కబడ్డి ఇండోర్ మ్యాట్స్ సౌకర్యం కల్పించడం జరిగింది. జాతీయ స్థాయి (2) బ్యాడ్మింటన్ వుడెన్, సింథటిక్ మాట్స్ సౌకర్యం కల్పించారు. జిల్లాలో మొదటి సింథటిక్ బాల్ కోర్టు ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లాలోనే రెండవ 400 మీటర్ల అథ్లెటిక్ ట్రాక్ ఏర్పాటు చేశారు. రాత్రిపూట ప్రాక్టీస్‌కు అనుకూలంగా లైటింగ్ సౌక ర్యం ఏర్పాటు చేశారు. ఓపెన్ జిమ్ పరికరాలు ఏర్పాలను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. 4 ఇండోరన, 7 అవుట్ డోర్ క్రీడలకు అనుగుణంగా స్టేడియం నిర్మాణం జరిగింది. ఇందులో అథ్లెటిక్స్ ట్రాక్స్, బాస్కెట్ బాల్, సింథటిక్ కోర్టులు, ఫుట్ బాల్, క్రికెట్ టర్ఫ్ వికెట్, వాలీబాల్, ఖోఖో, ఓపెన్ జిమ్, అవుట్ డోర్‌లో బాడ్మింటన్ , కబడ్డి, టేబుల్ టెన్నిస్, చెస్ ఇండోర్ క్రీడలున్నాయి. కల్లూరు ఇండోర్ స్టేడియంలో 6 వేసవి ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి బ్యాడ్మింటన్, కబడ్డి, అథ్లెటిక్స్, వాలీబాల్, చెస్, టేబుల్ టెన్నిస్, క్రీడలలో క్రీడాకారులకు శిక్షణ చర్యలు ఏర్పాటు చేయబడ్డాయి. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్సి యల్ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో మినీ స్టేడియాన్ని ఉపయోగించుకొని క్రీడలలో నైపుణ్యం సాధించి జాతీయ స్థాయిలలో రాణించేలా ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుంది. గ్రామీణ ప్రాంతాల యువతలో ఎంతో నైపుణ్యం ఉందని అట్టి నైపుణ్యాన్ని శిక్షణతో మెరుగు పరిస్తే వెలుగులోకి వస్తుంది. క్రీడలు ఆడటం వల్ల శారీరకంగా, మానసికంగా,కండరాల దృఢత్వానికి ఎంతో దోహదపడతాయి. ఈ దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తూ విధులు వెచ్చిస్తూ జిల్లా కేంద్రాలలోనే కాకుండా మండల కేంద్రాలు, గ్రామాలలో తెలంగాన క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయడంతో నియోజక వర్గంలోనే మిని స్టేడియంల నిర్మాణానికి చర్యలు చేపట్టి ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా వేగంగా అడుగులు వేయడం జరుగుతుంది.



# శుభ ముహూర్తాలకు వేళాయే!

(మొదటి పేజీ తరువాయి..)

నిర్వహించేందుకు ప్రజలు సమాయాత్తం అయ్యారు. ముఖ్యంగా కళ్యాణ మండపాలు ముందుగానే బుక్ చేసుకుంటున్నారు. దీంతో కళ్యాణ మండపాలకు గిరాకీ పెరిగింది. వివాహాలకు సంబంధించి వస్తువులు కొనుగోలు చేసుకునేందుకు కొనుగో లుదారులు దుకాణాలకు క్యూలు కట్టారు. దీంతో దుకాణాలు కళకళలాడుతున్నాయి. మంచి రోజులు వచ్చాయంటే ప్రజలు శుభ కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఏ శుభ కార్యం చేపట్టినా ముందుగా విఘ్నేశ్వరుడి పూజతో ప్రారంభిస్తారు. ఎలాంటి విఘ్నాలు జరగకుండా చేపట్టిన కార్యక్రమం నిరి ్వఘ్నంగా పూర్తి కావాలని మంచి ఉద్దేశ్యంతో విఘ్నేశ్వర పూజ చేస్తారు. అందుకే ప్రతి సంవత్సరం హిందువులు జరుపుకునే పండుగల్లో ముందుగా వినాయక చవితి వస్తుంది. విఘ్నేశ్వర నవరాత్రులు అత్యంత ఘనంగా వైభవోపేతంగా జరుపుకుంటారు. వీధుల్లో, వాడల్లో ఎక్కడ చూసినా విఘ ్నశ్వర విగ్రహాలు ఏర్పాటు చేసి నవరాత్రులు నిర్వహించి చేపట్టిన పనులు నిర్విఘ్నంగా పూర్తి అవ్వాలని విఘ్నేశ్వరుడిని పూజిస్తారు. శుభ ఫలితాలు పొందుతారు. ఈ క్రమంలోనే శుభకార్యాలు కూడా మంచి రోజుల్లోనే జరుపుకోవడం ఆనవాయితీ. ఆధునిక యుగంలో మంచి రోజులకు శుభ కార్యాలకు మరింత ప్రాధాన్యత పెరిగింది. ఏ చిన్న పనిని ప్రారంభించాలన్నా ముందుగా మంచి రోజు చూసుకుంటారు. వేదపండితులు, పురోహితులు పంచాంగాలలో మంచి రోజులు చూసి చెప్పిన మీదట వారి సూచనల మేరకు ప్రజలు పనులు ప్రారంభిస్తారు. ఈ సం ప్రదాయం ఏళ్ల తరబడి వస్తుంది. ఆధునిక యుగ ంలో మంచి రోజులు చూసుకుని పనులు ప్రారంభి ంచాలనే ఆలోచన ఆచార ం ప్రజల్లో పెరిగిందనడంలో అతిశయోక్తి లేదు. ఏప్రిల్ మాసంలో శుభముహూర్తాలు లేకపోవడంతో ఎన్నో శుభకార్యాలు, పనులు చేపట్టాలనుకున్న వారు నిలిపివేసుకున్నారు. మూఢాలు కావడంతో నెల రోజులు శుభకార్యాలు నిలిచిపోయాయి. ఈ నెల 3 నుండి మంచి రోజులు ఉన్నాయి. దీంతో శుభముహూర్తాలకు శ్రీకారం చుడుతున్నారు. వివాహాలతో పాటు నూతన ఇళ్ల నిర్మాణం, ఉపనయనాలు, గృహప్రవేశాలు తదితర శుభ కార్యక్రమాలు నిర్వహించేందుకు సమాయాత్తం అయ్యారు. మే 3 నుండి రెండు నెలల పాటు మంచి రోజులు ఉండడంతో మేళతాళాలు మోగనున్నాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కడ చూసినా శుభకార్యాల సందడి కనిపిస్తుంది. ముఖ్యంగా కళ్యాణ మండపాలు ముందుగానే బుక్ చేసుకున్నారు. దీంతో కళ్యాణ మండపాలకు గిరాకీ పెరిగింది. వివాహాలకు సంబంధించి వస్తువులు కొనుగోలు చేసుకునేందుకు కొనుగోలుదారులు దుకాణాలకు క్యూలు కట్టారు. కొనుగోలుదారులతో దుకాణాలు కళకళలాడుతున్నాయి. నెల రోజులుగా ముహూర్తాలు లేక పురోహితులు ఖాళీగా ఉంటున్నారు. రేపటి నుండి వారు కూడా శుభ కార్యక్రమాలతో బిజీ కానున్నారు. కొంత మేరకు ఆదాయం కూడా రానుంది. నెల రోజుల క్రితమే కళ్యాణ మండపాలు, భాజాభజంత్రీలు మాట్లాడుకున్నారు. కొంత మేరకు అడ్వాన్స్ కూడా చెల్లించారు. ఇబ్బంది లేకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. శుభలేఖలతో పాటు శుభకార్యాలకు సంబంధించి కార్డులను ప్రింట్ చేయించే పనుల్లో ఉన్నారు. దీంతో ఆఫ్‌సెట్ ప్రింటర్స్‌లో రద్దీ పెరిగింది. శుభకార్యక్రమాల సందర్భంగా భోజనాల నిమిత్తం వంట మనుషులను కూడా ముందుగానే మాట్లాడుకున్నారు. అడ్వాన్స్‌లు కూడా చెల్లించారు. కళ్యాణ మండపాల్లో డెకరేషన్, లైటింగ్ తదితర పనులు చేసే వారిని కూడా ముందుగానే మాట్లాడుకున్నారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా శుభ కార్యక్రమాల సందడి కనిపిస్తుంది. ఇదిలా ఉండగా జూన్ 19 నుండి ఆషాఢ మాసం ప్రారంభం కానుంది. అధిక మాసం రావడంతో ఆగస్టు 18 వరకు ముహూర్తాలు లేవని పురోహితులు, వేదపండితులు పేర్కొన్నారు. తిరిగి ఆగస్టు 19 నుండి మంచి రోజులు వస్తాయి. అందులో శ్రావణ మాసం కావడంతో ఆగస్టు 19 తరువాత శుభకార్యాలు జరుపుకోవచ్చు. ఈ నేపథ్యంలో మే నెల 3వ తేదీ నుండి జూన్ 18 వరకు మాత్రమే మంచి రోజులు ఉండడంతో 45 రోజుల వ్యవధిలో పురోహితులు సూచించి న మంచి రోజులు ఎంచుకుని శుభకార్యాలు జరుపుకోవాలనే దృఢసంకల్ప ంతో ప్రజలు ఉన్నారు. ఏది ఏమైనప్పటికీ శుభకార్యాలతో పలు వృత్తుల వారు బిజీ కానున్నారు. ఆదాయ వనరులు పెంచుకోనునా ్నరు.

# సీఈఆర్ క్లబ్‌లో నూతన బాస్కెట్ బాల్ కోర్టు, వేసవి శిక్షణా శిబిరం ప్రారంభం

**కొత్తగూడెం, మే 2 - ప్రభాతవార్త:**

కొత్తగూడెం సీఈఆర్ క్లబ్‌లో నూతన బాస్కెట్ బాల్ కోర్టు, వేసవి శిక్షణా శిబిరాన్ని డైరెక్టర్ (పా) బలరాం ప్రారంభించారు. పిల్లలు విద్యార్థలతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, క్రీడలు మానసిక ఉల్లాసానికి, ఆరోగ్యంగా ఉండటానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు సింగరేణి సంస్థ సమీప ప్రాంత పిల్లల కోసం ఏర్పాటు చేసిన వేసవి క్రీడా శిక్షణ శిబిరం ఎంతో మంచి కార్యక్రమం అని అన్నారు. మనం ఆడే క్రీడల వల్ల ఆరోగ్యం మెరుగు పడుతుందని, క్రీడలు మానసిక శారీక ఉల్లాసానికి చక్కగా ఉపకరిస్తాయని అన్నారు. అంతేకాకుండా వివిధ అడ్మిషన్ టెస్టులు, ఉద్యోగ అవకాశాలు సంబంధించి కూడా క్రీడాకారులకు రిజర్వేషన్ ఉంటుందని అన్నారు. జీఎం పర్సనల్ బసవయ్య, కుమార్‌రెడ్డి, సివిల్ ఎజీఎం సూర్యనారాయణ, డీజీఎంలు కే.శ్రీనివాసరావు, దన్పాల్ శ్రీనివాస్, డీవైఎస్ఈ సివిల్ రవి, డీవైపీఎం గట్టుస్వామి, టీబీజీకేఎస్ ప్రతినిధి జేబీ మోహన్, పాస్‌నెట్, సుందర్‌రాజ్, కేఆర్ఎల్ రెడ్డి, ఇజాజ్ షరీఫ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# బలగం మొగిలయ్యకు దళిత బంధు మంజూరి

## మొగిళయ్యను పరామర్శించిన సన్మానించిన ఎమ్మెల్యే



**నర్సంపేట, మే 3, ప్రభాతవార్త**
ఇటీవల విడుదలైన ఎంతో ప్రజాదరణ పొందుతున్న తెలంగాణ సినిమా బలగంలో కుటుంబ సభ్యుల ఆత్మీయతను చాటి చెప్పే చివరి ఎమోషనల్ పాట పాడి అందరి హృదయాలు గెలుచుకున్న మన నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన బుడగజంగాల కళాకారుడు వస్తం మొగిలయ్యకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దళితబంధు పథకాన్ని మంజూరి చేశారు. ఆయన కల ద్వారా ఎంతో ప్రతిభనను కనబరిచిన మొగిలయ్య దంపతులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి పిలిపించుకొని వారి యోగక్షేమాల గుర్చి అడిగి తెలుసుకున్నారు. మొగిలయ్య కిడ్నీ సమస్యతో బాదపడుతున్న విషయాన్ని వివరించగా వెంటనే నిమ్స్ హాస్పిటల్‌లో చేర్పించి మెరుగైన వైద్యం అందించేందుకు ప్రత్యేక కృషి చేశారు. తన గాత్రంతో లక్షల మందిని కదిలించిన మొగిళయ్య దంపతులు అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారి కుటుంబానికి చేయూత నందించాలని నిర్ణయించి ఎమ్మెల్యే ఉన్నతాధికారులతో మాట్లాడి వెంటనే వారికి దళితబంధు పథకాన్ని మంజూరి చేయించారు. నమ్ముకున్న కలనే జీవనాధారంగా బ్రతుకు సాగిస్తున్న మొగిలయ్య ఆరోగ్యం త్వరగా మెరుగుపడి కోలుకోవాలని కోరుతూ వారి హెల్త్ కండిషన్ గురించి నీమ్స్ వైద్యులతో ఫోన్లో మాట్లాడి తెలుసుకున్నారు. మొగిలయ్య కుటుంబానికి ఏ ఆపద వచ్చినా ఎప్పుడైనా సరే మమ్మల్ని సంప్రదించవచ్చునని తగినంత సహాయం చేస్తామని ఈ సందర్భంగా హామి ఇచ్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న మొగిళయ్యకి చికిత్స చేయించడంతో పాటు దళిత బందును కూడా మంజూరు చేయించి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# వద్దిరాజు రవిచంద్రను కలిసిన మున్నూరుకాపు కులస్తులు



**నర్సంపేట, మే 3, ప్రభాతవార్త**
రాజ్యసభ సభ్యులు మున్నూరు కాపురథ సారథి వద్దిరాజు రవిచంద్రను మున్నూరు కాపు సంఘం సభ్యులు బుదవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. నియోజకవర్గంలో అన్ని మండలాలకు తగిన గుర్తింపు ఉండేవిధంగా తన యొక్క సహాయ సహకారాలు అందజేస్తానని నియోజకవర్గ ఎమ్మెల్యే సహకారంతో నావంతు సహకారం అందస్తానన్నారు. పెద్ద ఎత్తున మున్నూరు కాపుల సమావేశం ఏర్పాటు చేస్తానన్నారు. ఆయన కలిసిన వారిలో జిల్లా అధ్యక్షులు దామరశెట్టి ఉత్తరయ్య, వరంగల్ జడ్పివైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, నియోజకవర్గ కోఆర్డినేటర్ నాగిశెట్టి ప్రసాద్, అన్ని మండలాల కోఆర్డినేటర్, సంఘం ముఖ్యులు పెద్దలు పాల్గొన్నారు.

## షాట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



**నర్సంపేట, మే 3, ప్రభాతవార్త**
విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన సంఘటన మంగళవారం రాత్రి పట్టణంలోని సర్వాపురం గ్రామంలో చోటుచేసుకుంది. బాదితుల వివరాల ప్రకారం సర్వాపురం గ్రామానికి చెందిన కొయ్యల రేణుక సతీష్‌లు హన్మకొండలోని తమ బందువుల ఇంటికి పోయారు. మంగళవారం రాత్రి విద్యుత్‌షాక్‌తో ఇల్లు దగ్ధం కావడంతో ఇంటిలో ఉన్న విలువైన వస్తువులు దగ్ధమయ్యాయి. రూపాయలు రెండు లక్షల విలువైన ఆస్థి నష్టం వాటిల్లినట్లు బాదితులు వాపోయారు.

## వెంకటాపురం గ్రామంలో హనుమాన్‌పూజలు



**దుగ్గొండి, మే 3, ప్రభాతవార్త**
మండలంలోని వెంకటాపురం గ్రామంలో హనుమాన్ పూజలు గురువారం ఘనంగా నిర్వహించారు. హనుమాన్ భక్తులకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి బిక్షను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏరుకొండ కర్ణాకర్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు నల్లబెల్లి సుదర్శన్, జిల్లా అధికార ప్రతినిధి మాచర్ల దేవేందర్‌గౌడ్, పెంచాల సతీష్, పొగాకు సీతారాములు, రవి, రమేష్, దేవేందర్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**దుగ్గొండి, మే 3, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ గీతా కార్మికులకు ఐదు లక్షల ప్రమాదబీమా ప్రకటించడం సందర్భంగా మండలంలోని చలపర్తి, మల్లంపల్లి గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటానికి గీతాకార్మికులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముదురకోల శారదకృష్ణ, ఎంపిటిసి రంపీస సోని రతన్, అంకేశ్వరపు శ్రీనివాస్‌గౌడ్, రడం శ్రీధర్, మర్ద శ్రీను, గుండెబోయిన శ్రీనివాస్, కోల మహేందర్, ఒడేటి రమేష్, రాజేందర్, పూజరి రాజు, గొడిశాల చంద్రమౌళి, బత్తిని సాంబయ్య, నారాయణ, నవీన్, పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలి



**దుగ్గొండి, మే 3, ప్రభాతవార్త**
ప్రభుత్వ ఆసుపత్రిలో వంద శాతం కాన్పులు అయ్యేలా చేయాలని డిప్యూటి డీఎఅండ్‌హెచ్‌వో డాక్టర్ ప్రకాష్ అన్నారు. మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది రిజిస్టర్‌ను పరిశీలించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సమయ పాలన పాటించాలన్నారు. న్యూట్రీషన్ గదిని పరిశీలించారు. గర్భిణీ స్త్రీల నమోదు గూర్చి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. వేసవిలో కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్‌రాజ్, హెచ్ఇఓ సాంబయ్య, స్టాఫ్ నర్సు సబిత, యూడిసి రవీందర్, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, జానకి పాల్గొన్నారు.

## బొబ్బిరోనిపల్లి గ్రామంలో గ్రామదేవతకు పూజలు



**దుగ్గొండి, మే 3, ప్రభాతవార్త**
మండలంలోని బొబ్బిరోనిపల్లి గ్రామంలో గ్రామ దేవత బొడ్రాయి పూజలు అభయాంజనేయస్వామి, పోచమ్మతల్లి, పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంకు బుదవారం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, సర్పంచ్ శంకేషి శోభ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## యువకుని ఆత్మహత్య



**కోరుట్ల, ప్రభాతవార్త**
పట్టణంలోని కొత్త బస్టాండ్ శ్రీసంకల్ప విఘ్నేశ్వరాలయం సమీపంలోని ఓ ఇంట్లో ఒక యువకుడు ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం వరంగల్ జిల్లా చిట్యాల మండలం గలిమెల్లి పల్లె గ్రామానికి చెందిన తుంటి మహేందర్ (30) అనే యువకుడు కోరుట్లలో మూడు నెలలుగా ఓ ప్రైవేట్ కంపెనీలో సర్వేయర్‌గా పని చేస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులు తాళలేక తాను కిరాయి ఉంటున్న ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు వివరించారు. మృతుని తండ్రి ఒదెలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్‌కుమార్ తెలిపారు.

## పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం



**నర్సంపేట, మే 3, ప్రభాతవార్త**
గౌడ కుల వృత్తిదారులు ప్రమాధవశాత్తు తాటిచెట్టుపై నుండి పడి మృతిచెందితే ఆ కుటుంబానికి వారం రోజుల లోపే ఐదు లక్షల రూపాయలు గౌడన్న బీమా చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ సెంటర్లోని సర్వాయి పాపన్న విగ్రహం వద్ద పాలాభిషేకం చేశారు. ఇందుకు సహకరించిన ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు, శ్రీనివాస్‌గౌడ్‌కి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, సంఘం అద్యక్షుడు గిరగాని సాంబయ్యగౌడ్, కార్యదర్శి తాళ్లపెల్లి కుమారస్వామిగౌడ్, ఉపాధ్యక్షులు బొమ్మగాని కుమారస్వామిగౌడ్, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, సర్వాపురం అధ్యక్షుడు శీలం వీరన్నగౌడ్, నాగెల్లి సారంగంగౌడ్, కోల వెంకటేశ్వర్లుగౌడ్, తాళ్లపెల్లి చంద్రమౌళిగౌడ్, సుందరగిరి క్రాంతిగౌడ్, తాబేటి రాజేందర్‌గౌడ్, నాగెల్లి శివరాంగౌడ్, మరద రాజేష్‌గౌడ్, సట్ల సురేష్‌గౌడ్, గండి రాముగౌడ్, దొమ్మటి అశోక్‌గౌడ్, మేరుగు రాజమౌళిగౌడ్, గంద సిరి సాంబరాజుగౌడ్, ఎలుకట్టి రాజుగౌడ్, మచ్చిక శివగౌడ్, దొనికల వెంకన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతో మరిన్ని సేవలను అందిస్తా

**నల్లబెల్లి, మే 3, ప్రభాతవార్త**
ప్రజల సంక్షేమం కోసం రాభోయే కాలంలో మరిన్ని సేవలందిస్తానని బిజెపి రాష్ట్ర నాయకులు ఈజెంఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఎర్రబెల్లి మదన్‌మోహన్‌రావు ఆత్మీయులకు అండగా ఉంటూ ఆదర్శంగా నిలుస్తున్నారు. నల్లబెల్లి మండలంలోని మేడపల్లి పిహెచ్‌సి పరిసర గ్రామాల ఆశా వర్కర్లకు, గ్రామపంచాయతీ పారిశుద్ద కార్మికులకు, ప్రముఖులకు తన ఈజెఎంఆర్ ఫౌండేషన్ తరుపున ఉచితంగా బట్టలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలోని ప్రజలకి ఎప్పుదు అండగా ఉండి నలబడే వ్యక్తి సంపాదించిన ప్రతి రూపాయి తాను అనుభవించకుండా ఎన్నో దాన ధర్మాలు చేస్తున్న వ్యక్తి కష్టం వస్తే కన్నీళ్ల తూడిచి నేను మీకు ఉన్నాను మీ కష్టం నాడి అని చెప్ప నాయకుడు మదన్‌మోహన్‌రావు అన్నారు. ఈ సందర్భంగా మదన్మోహనరావు మాట్లాడుతూ ప్రజలకు ఏ ఆపద వచ్చినా నాకు తెలియజేయండి మీ కోసం నేను ఎళ్లవేళలా అందుబాటులో ఉంటాను మీ ఆశీర్వాదాలు ఉంటే ప్రజలకు మరింత సహాయం చేస్తాను అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చు వెంకటేశ్వర్‌రావు, బాషా, శ్రీనివాస్, బిజెపి నాయకులు తడుక అశోక్‌గౌడ్, ప్రమోద్, వినయ్, మౌనిక్‌రెడ్డి, నూకల కృష్ణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.




## ఆరవ రోజు కొనసాగిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె

రాయపర్తి, మే 3, (ప్రభాతవార్త)



మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ఆవరణంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె ఆరవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యులు అందరిని కూడా నోటిఫికేషన్‌లో చెప్పిన విధంగా గ్రేడ్ 4 పంచాయతీ కార్యదర్శులుగా రెగ్యులరైజ్ చేసి ఈ నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ కాలాన్నీ సర్వీస్ కాలంగా పరిగణించాలని, ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు అందరిని కూడా జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా క్రమబద్దీకరించి, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శిగా విధుల్లో చేరిన తేది నుండి చేసిన కాలాన్ని సర్వీస్ కాలంగా పరగణిస్తూ రెట్యూత్ చేయాలన్నారు. విధి నిర్వాహణలో ప్రాణాలు కోల్పోయిన జూనియర్ పంచాయతీ కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిల మండల అధ్యక్షుడు ఒడ్డెపెల్లి రాజు, ప్రధాన కార్యదర్శి శివ, ఉపాధ్యక్షుడు అజిత్‌రెడ్డి, దేవేందర్, వీరేందర్, మహేందర్, పవన్, రాకేష్, సంతోష్, అభిలాష్, అస్మా రాధిక తదితరులు పాల్గొన్నారు.

## ఆపద కాలంలో అండగా నిలిచిన బాల్య మిత్రులు

పర్వతగిరి, మే 3, (ప్రభాతవార్త)

మండలంలోని వడ్లకొండ గ్రామంలో 1997-98వ సంవత్సరంలో ఏడవ తరగతి బ్యాచ్‌కు చెందిన బాల్యమిత్రుడు పంతంగి భిక్షపతి తండ్రి అనారోగ్యంతో బాధపడుతుండడంతో అతని ఆసుపత్రి, మందుల ఖర్చులకు 6వేలు రూపాయల సహాయం, గ్రామ సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు అమడగాని రాజుయాదవ్ 2వేలు మొత్తం ఎనిమిది వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పంతంగి ఉప్పలయ్య, మాజీ ఎంపిపి వల్లందాసు రంగయ్య, ఎల్లయ్య, సాయిలు, రమేష్, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ప్రహరీ గోడ నిర్మాణ పనులను ప్రారంభించిన జడ్పీటీసీ

రాయపర్తి, మే 3, (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ది అండ్ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని మైలారం గ్రామంలో వివిధ కుల సంఘాల కమ్యూనిటీ హాల్ భవనాలను పది లక్షల రూపాయలతో నిర్మిస్తున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రహరి గోడ నిర్మాణ పనులను జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, సర్పంచ్ లేతాకుల సుమతియాదవరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు గబ్బెట బాబు, ఎంపిటిసి గాడిపెల్లి వెంకన్న, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, మండల కోఆప్షన్ మెంబర్ ఆశ్రఫ్‌పాషా, రైతు కోఆర్డినేటర్ లేతాకుల మాధవరెడ్డి, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి గూడెల్లి వెంకన్న, మండల పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి, వార్డు మెంబర్లు గాడిపెల్లి రాములు, చిర్ర ఈరమ్మ, పార్టీ ముఖ్య నాయకులు, గబ్బెట కొమురయ్య, గబ్బెట వెంకయ్య, చిర్ర భిక్షపతి, బచ్చలి యాకయ్య, గబ్బెట ప్రవీణ్, ఐత కొమురయ్య పాల్గొన్నారు.

## పుట్ట లింగమ్మ ట్రస్ట్ సేవలు మరువలేనివి

**-కాటారం సబ్ డివిజన్ యూత్ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్**

కాటారం, మే 3, (ప్రభాతవార్త)



పుట్ట లింగమ్మ ట్రస్ట్ సేవలు మరువలేనివని కాటారం సబ్ డివిజన్ యూత్ అధ్యక్షుడు, కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ అన్నారు. మంథని మున్సిపల్ ఛైర్‌ఫర్సన్ పుట్ట శైలజతో కలిసి పుట్ట లింగమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి బ్రతుకులు మార్చే గొప్ప నాయకునికి జన్మనిచ్చిన తల్లివి అని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా నాయిని శ్రీనివాస్ మాట్లాడుతూ..మంథని నియోజకవర్గంలో పుట్ట లింగమ్మ చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే సేవలు మరువలేనివని అన్నారు. నియోజకవర్గానికి ఒక మంచి నాయకుడైన పుట్ట మధుకి జన్మనిచ్చిన మహనుభావులు పుట్ట లింగమ్మ అని మంథనిలో ఎన్నో ఏళ్లుగా చీకటి బ్రతుకులు బ్రతుకుతున్న ప్రజలు ఆర్థికంగా, అభివృద్ధిలో ముందు ఉందంటే అది కేవలం పుట్ట లింగమ్మ కుమారుడు మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్‌కే దక్కుతుందన్నారు. కరోనా విజృంభిస్తున్న సమయంలో కూడా ఇంటి పెద్ద కొడుకై ప్రతి ఇంటి కష్ట సుఖాలను పంచుకొని పెద్ద దిక్కుగా నిల్చిన ఘనత పుట్ట మధుదే అన్నారు. నియోజకరవర్గంలో దాదాపుగా పుట్ట లింగమ్మ ట్రస్ట్ సేవలు చాలా మంది కుటుంబాలకు పెద్ద దిక్కుగా ఆరాదించారని, రానున్న రోజుల్లో పుట్ట లింగమ్మ కుమారుడిని మళ్లీ మంథని నియోజక వర్గ ప్రజలు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని అన్నారు.

## ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభించిన జడ్పీ ఛైర్‌ఫర్సన్

కాటారం, మే 3, (ప్రభాతవార్త)



మండలంలోని బస్వాపూర్ గ్రామంలో అక్కినపల్లి తిరుపతికి చెందిన ఫ్యామిలీ రెస్టారెంట్‌ను జయశంకర్ భూపాలపల్లి జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసి, నాణ్యమైన పదార్థాలను వినియోగదారులకు అందజేసి మంచి వృద్ధిలోకి రావాలని వారు ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్దన్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు, మండల యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, సోషల్ మీడియా ఇంచార్జ్ వంగల రాజేంద్ర చారి, నాయకులు రాజబాపు, గాలి సదువలి, నరివెద్ది శ్రీనివాస్, దుర్గారావు, గంట సమ్మయ్య, క్రాంతి, వెంకటస్వామి, రజాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్ సాగుతో రైతులకు అధిక లాభాలు

పర్వతగిరి, మే 3, (ప్రభాతవార్త)



ఆయిల్‌ఫామ్ సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి ఆర్.శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పర్వతగిరి మండల రైతు వేదికలో ఆయిల్‌ఫామ్ సాగుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయిల్‌ఫామ్ పంటలో నేటి యాజమాన్యం, ఎరువులు వేసుకునే విధానం, చీడపీడల నివారణకు పాటించవలసిన పద్దతులపై ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ విధానాలను రైతులకు పూర్తిస్థాయిలో వివరించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి బి.సుస్మిత సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తహశీల్దార్

రాయపర్తి, మే 3, (ప్రభాతవార్త)



మండలంలోని మైలారం, రాయపర్తి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దర్ కుసుమ సత్యనారాయణ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వెంటనే ధాన్యం కొనుగోలు నిర్వహించాలని నిర్వాహకులను ఆదేశించారు. రైతులకు అవసరమైన పడ్డీ క్లీనర్స్, గన్ని బ్యాగులు, టార్పాలిన్లు తూకం కాంటాలను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. అకాల వర్షాల వల్ల తడిచిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు అధైర్యపడొద్దని అన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

కాటారం, మే 3, (ప్రభాతవార్త)



మండలంలోని సుందరాజ్‌పేట గ్రామానికి చెందిన సెగ్గెం రామకృష్ణ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్‌ను సంప్రదించి ముఖ్యమంత్రి సహాయనిధి కొరగా వారికి రూ.52వేలను మంజూరు చేయించిన చెక్కును బుధవారం జయశంకర్ భూపాలపల్లి జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ అందజేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్దన్, మంథని డివిజన్ యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు, మండల యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, సోషల్ మీడియా ఇంచార్జ్ వంగల రాజేంద్ర చారి, సీనీయర్ నాయకులు అయిలి రాజబాపు, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు గాలి సదువలి, బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు నరివెద్ది శ్రీనివాస్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గంట సమ్మయ్య, రజాకర్ తదితరులు ఉన్నారు.

# మంత్రి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

### -పార్టీ ఎమ్మెల్యేలు, నేతలతో మంత్రి ఎర్రబెల్లి



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: వరంగల్‌లో మంత్రి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు శక్తివంచన లేకుండా కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఎమ్మెల్యేలు, ఇతర నేతలను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం హన్మకొండలో తన క్యాంపు కార్యాలయంలో ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే ఆరూరి రమేష్, తాటికొండ రాజయ్య, నన్నపునేని నరేందర్, బడితెల సతీష్, డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు కూడా చైర్మన్‌సుందర్‌రాజ్‌యాదవ్‌లతో మంత్రి సమీక్షించారు. ఈ నెల 5న వరంగల్‌కు రాష్ట్ర మంత్రి కేటీఆర్ పర్యటనకు రానున్న సందర్భంగా నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనలు చేస్తారు. కేటీఆర్ పర్యటన సందర్భంగా ఏర్పాటు చేయాల్సిన ఏర్పాట్లపై ఎర్రబెల్లి దిశనిర్దేశం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన సూచించారు.

# రేపు మంత్రి కేటీఆర్ పర్యటన

### -141 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
### - కార్మిక భవన్, బీసీల కోసం పూలే భవన్‌లకు భూమిపూజ



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: రేపు మున్సిపల్ శాఖ మంత్రి వర్యులు కేటీఆర్ హనుమకొండలో పర్యటించి 141 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు ప్రభుత్వ చీఫ్‌విప్, పశ్చిమ శాసన సభ్యులు దాస్యం వినయ్‌భాస్కర్ పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యే ఆరూరి రమేష్, మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెయింట్ గ్యాబ్రియల్ స్కూల్‌లో సాయంత్రం ఆరు గంటలకు 50 వేల మందితో భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు. కొన్ని చిల్లర పార్టీలు రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని బిఆర్‌ఎస్ ప్రభుత్వం రైతన్నల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రైతన్నలకు మరెన్నడు లేని విధంగా ఆదుకుంటుందన్నారు. ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గంలో ఆరు కోట్ల అభివృద్ధి పనులను కేటీఆర్ ప్రారంభించనున్నట్లు మాది రైతు ప్రభుత్వం రైతులెవ్వరు ఆందోళన చెందవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, లైబ్రరీ చైర్మన్ అజీజ్‌ఖాన్, రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్దన్‌గౌడ్, కాకతీయ యూనివర్సిటీ ఈసీ మెంబర్ మదన్‌కుమార్ పాల్గొన్నారు.

## గౌడ కులస్తులకు అండగా తెలంగాణ ప్రభుత్వం

### -పాలాభిషేకంతో కృతజ్ఞతలు తెలిపిన గౌడన్నలు

నెక్కొండ, మే 3, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌడన్నల కుటుంబాలకు అండగా నిలిచిందని గౌడ సంఘం నాయకులు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారింగుల సురేష్ అన్నారు. రాష్ట్రంలోని రైతుల కోసం రైతు బీమా పథకాన్ని అమలు చేస్తున్న తీరులోనే కల్లు గీత కార్మికుల కోసం గీత కార్మికుల బీమానుఅమలు చేయాలని ఆదేశం ఇచ్చిన ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు స్థానిక ఎమ్మెల్యే పెద్దిసుదర్శన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లపెల్లి చెన్నకేశవులుగౌడ్, కొయ్యడ శ్రీనివాస్‌గౌడ్, మార్కగౌడ్ విక్కీగౌడ్ కొమురయ్యగౌడ్, యాదగిరిగౌడ్, కక్కెర్ల ఐలయ్యగౌడ్ నవీన్‌గౌడ్ రాములుగౌడ్, లింగాల వెంకన్నగౌడ, బీఆర్‌ఎస్ మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గులాబీకి గుమస్తాలా ప్రభుత్వ అధికారులా

**ప్రభుత్వ అధికారులకు వత్తాసు పలుకుతున్న మున్సిపల్ అధికారులు**
**గులాబీ పార్టీ కోసం గులాం గిరి చేస్తున్న మున్సిపల్ అధికారులు**
**వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు**

వరంగల్ ప్రభాతవార్త మే 03: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా మారారని వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. బుధవారం పోచమ్మ మైదాన కూడలిలో మున్సిపల్ కార్పొరేషన్ బ్యానర్ పై బిజెపి శ్రేణులతో కలిసి కోడి గుడ్డు టమాటాలతో కొడుతూ వినూతన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ బ్యానర్లకు కావలి కాస్తూ ప్రతిపక్షాల బ్యానర్లను అదే పనిగా తొలగించడం పై మండిపడ్డారు. కారు పార్టీ కార్యకర్తల్లాగా వరంగల్ మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్నారని గులాబీలకు గులాములుగా మారి నగరాన్ని టిఆర్‌ఎస్ పార్టీకి ఒక న్యాయం బిజెపికి మరో న్యాయంగా బల్దియా అధికారులు ఏమైనా ప్రత్యక చట్టం చేశారో చెప్పాలని, అనుమతులు తీసుకున్నప్పటికీ కూడా బిజెపి ఫ్లెక్సీలను మున్సిపల్ అధికారులు తొలగించడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే కనుసన్నల్లో ఆగమేఘాలమీద బిజెపి ఫ్లెక్సీలను చింపివేయడం తొలగించడం చేసి నానా రభస తరచు చేస్తున్నారని ఇది నగర ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. టిఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా నగరమంత ఏర్పాటు చేసిన టిఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా నగరమంత ఏర్పాటు చేసిన టిఆర్‌ఎస్ పార్టీ గులాబీ జెండాలు వారం గడుస్తున్నప్పటికీ తొలగించక పోవడం మున్సిపల్ అధికారుల వైఖరి తేటతెల్ల మవుతుందని అన్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటి అధికారులు కళ్ళు తెరిచి టిఆర్‌ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన జెండాలను బ్యానర్లను తొలగించాలని లేనిపక్షంలో రానున్న ఇదే అంశంపై మున్సిపల్ కార్యాలయాన్ని పెద్ద ఎత్తున ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, బైరి శ్యామ్ సుందర్, భాకం హరి శంకర్, వన్నాల వెంకటరమణ, ముంద్రాతి వెంకటేశ్వర్లు, ఆడెపు వెంకటేష్, మదాసు రాజు, అపురూప రజినిష్ నేత, ఒంప్రకాష్ కొలరియా, సముద్రాల పరమేశ్వర్, బైరి మురళి కృష్ణ, వంగ సంపత్, ఒంటెల ప్రసాద్, ఇనుముల అరుణ్, పుప్పాల శ్రీను, బొద్దు రాకేష్, వివిధ డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## మరో ఇరవై ఏళ్లు అధికారంలో బీఆర్ఎస్: ఎమ్మెల్యే చల్లా

### - ఆత్మకూరు గ్రామంలో ఎమ్మెల్యే చల్లా సుడిగాలి పర్యటన
### - రూ.3 కోట్ల 70లక్షలతో పూర్తయిన పలు అభివృద్ధి పనులు ప్రారంభం చేసిన ఎమ్మెల్యే చల్లా



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ.3 కోట్ల 50లక్షలతో నూతనంగా వేసిన సీసీ రోడ్లు, కట్టు కాలవను ప్రారంభం చేశారు. అదేవిధంగా రూ.20 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవన నిర్మాణ పనులకు శంఖుస్థాపన, పెద్ద చెరువు నుండి బ్రాహ్మణపల్లి చెరువులోకి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసిఆర్ నాయకత్వంలో గ్రామాల్లో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ హయాంలోనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందన్నారు. పరకాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి కేసిఆర్ పాలనలో గ్రామాలకు మహర్దశ వచ్చిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో గత పాలకుల చేతుల్లో నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైన అనేక గ్రామాలు బిఆర్ఎస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికి దిక్సూచిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చౌర్యానికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు

### - సీఎండి అన్నమనేని గోపాల్‌రావు



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: విద్యుత్ చౌర్యానికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ సీఎండి అన్నమనేని గోపాల్‌రావు అన్నారు. బుధవారం హన్మకొండ విద్యుత్ భవన్‌లో డైరెక్టర్లు బి.వెంకటేశ్వరరావు, పి.గణపతి, పి.సంధ్యారాణి, వి.మోహన్‌రెడ్డి తదితర అధికారులతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ చౌర్యానికి పాల్పడితే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని అలాంటి వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జరిమానాను విధిస్తూ జరిమాన కట్టే చర్యలు తీసుకోవాలన్నారు. నిలుపుదల ఉన్న వాటిని తనిఖీ చేయాలన్నారు. ఇండస్ట్రియల్ సర్వీసులను తరచుగా తనిఖీలు చేయాలన్నారు. కాలిపోయిన మీటర్లను మార్చాలను మీటర్లు లేని సర్వీసులను కూడా తనిఖీ చేసి కొత్త మోటర్లను బిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డైరెక్టర్లు అధికారులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ భూమిలో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని ఆపాలి

## - సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్

**నర్సంపేట, మే 3, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణంలోని 813 సర్వే నెంబర్‌లో ఉన్న ప్రభుత్వ భూమిలో జరుగుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని ఆపాలని ప్రభుత్వ భూమిని రక్షించాలని సిపిఎంఔ నర్సంపేట కమిటి ఆధ్వర్యంలో నర్సంపేట తహసీల్దార్ డిప్యూటి తహసీల్దార్‌కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో సర్వే నెంబర్ 813లో సుమారుగా 173 ఎకరాల ప్రభుత్వ భూమి. ఇందులో కాకతీయనగర్ శివారులో ఉన్న 40 ఎకరాల భూమిని ఫుడ్ ప్రాసెసింగ్ కేటాయిస్తామని అసెంబ్లీ సాక్షిగా మంత్రి కేటిఆర్ ప్రకటించారు. నేటికి అది కార్యరూపం దాల్చలేదు. కానీ ఆ భూమిలో యదేచ్చగా రియల్ ఎస్టేట్ వ్యాపారం జరుగుతున్న, హద్దురాళ్ల ఏర్పాటు చేస్తున్న నర్సంపేట రెవెన్యూ అధికారులకు కనపడకపోవడంలో ఉన్న రహస్యం ఏమిటో అర్ధకం కావడం లేదని అన్నారు. కోట్ల విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం జరుగుతుంటే రెవిన్యూ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. నిరుపేద కుటుంబాలు తలదాచు కోవడానికి గుడిసెలు వేసుకుంటే ఆ గుడిసెలు తొలగించేదాక దాడులు చేసే రెవిన్యూ అధికారులు, రియల్ వ్యాపారులపై ఎందుకు కనికరం చూపిస్తున్నారన్నారు. ఇప్పటికైనా



రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆగడాలు అరికట్టాలని లేకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేద ప్రజలను సమీకరించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న ప్రభుత్వ భూముల్లో ఎర్రజెండాలు పాతి పేదలకు గుడిసెలు వేయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు గుజ్జుల ఉమ, పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, పట్టణ నాయకులు ఇప్ప సతీష్, కలకోటి అనిల్, జనగ్నాథం, కార్తిక్, గణిపాక విలియంకేరి, నిమ్మల బోయిన రమేష్, తెలుకలపల్లి లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌ల ఆత్మహత్యలు అన్ని ప్రభుత్వ హత్యలే

## - కర్నాటి పార్వతమ్మ

**నర్సంపేట, మే 3, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్‌లు చేసుకున్న ఆత్మహత్యలు అన్ని ప్రభుత్వ హత్యలే అని వరంగల్ మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు సర్పంచ్ కర్నాటి పార్వతమ్మ అన్నారు. నర్సంపేట పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించి నిన్న పరకాల నియోజకవర్గం హైబోత్‌పల్లి గ్రామ సర్పంచ్ కంచ కుమారస్వామి ఆర్థిక భారంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోగా ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్‌లుగా గెలిచిన



నాటి నుండి కేసిఆర్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులను కేటాయించకుండా సర్పంచ్‌లను ఇబ్బందులకు గురిచేస్తూ గ్రామాల అభివృద్ధికం ఆటంకం కలిగిస్తూ సర్పంచ్‌లు చేసిన పనులకు బిల్లులు ఇవ్వకుండా సర్పంచ్‌ల జీవితాలతో చలగాటం ఆడుతున్నడని సర్పంచ్‌లు అప్పులు తెచ్చి మరి గ్రామాలలో అభివృద్ధి పనులు చేస్తే కనీసం బిల్లులు చెల్లించే స్థితిలో తెలంగాణ ప్రభుత్వం లేదని అందువల్ల అప్పుల భారంతో సర్పంచ్‌లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ముఖ్యమంత్రి పాలన గాలికి వదిలేసి అప్పుల తెలంగాణ మార్చాడన్నారు. వెంటనే ముఖ్యమంత్రి స్పందించి పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్‌లు ఎవరు ఆత్మహత్యలు చేసుకోవద్దని ప్రభుత్వంపై పోరాటం చేసి హక్కులను సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు హింగోలి రాజేశ్వరరావు, సిద్దెన రమేష్, తప్పెట రమేష్, ఎంపిటిసి చీకటి స్వరూప ఒదయ్యగౌడ్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకటరెడ్డి, నెకొనంకడ మండల పార్టీ అద్యక్షులు బక్కి అశోక్, నల్లబెల్లి మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, చెన్నారావుపేట మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, మహిళా కాంగ్రెస్ జిట్లా ప్రధాన కార్యదర్శి రామబాయ్, మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు ఆడెపు రమాదేవి, చెన్నారావుపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్, అశోక్, శివకుమార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయాన్ని విస్మరించిన పాలకులు

## -వామపక్ష సామాజిక ఐక్యతకు కృషి చేద్దాం
## -బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ వనం సుధాకర్

**నర్సంపేట, మే 3, ప్రభాతవార్త**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాజిక న్యాయాన్ని విస్మరించి అగ్రవర్ణ పెట్టుబడిదారి మనువాద ఆదిపత్యంతో పాలన కొనసాగిస్తున్నారని బహుజన లెఫ్ట ఫ్రంట్(బిఎల్ఎఫ్) రాష్ట్ర కన్వీనర్ వనం సుధాకర్ అన్నారు. సామాజిక వామపక్ష ఐక్యతే అణిచివేత దోపిడిని అడ్డుకుంటుందని తెలిపారు. బుదవారం మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం మహ్మద్ రాజాసాహెబ్ అధ్యక్షతన నర్సంపేటలోని ఓంకార్ భవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వనం సుధాకర్ మాట్లాడుతూ నేటికి 93 శాతం ఉన్న దళితులు గిరిజనులు వెనుకబడిన తరగతులు మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించి పాలకులు మరోవైపు ఆదిపత్యం చెలాయిస్తూ అనేక రకాల పన్నుల భారాలను మోపుతు దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చట్ట సభలలో జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు కల్పించడంలో అగ్రవర్ణ కులాల వారిదే పెత్తనం సాగుతుందని ఈ క్రమంలో అనగారిన వర్గాల కులాలు అభివృద్ధిలో పెరగబడిపోయారని భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను సైతం సరిగా అమలు చేయడం లేదన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సామాజిక న్యాయం




కోసం దోపిడి నివారణకై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమం కోసం చట్ట సభల్లో రిజర్వేషన్లు సాధించాలని పిలుపునిచ్చారు. అందుకోసం కలిసివచ్చే ఎస్సీ,బీసీ ఎస్టీ మైనార్టీ సంఘాలను కలుపుకొని వామపక్ష కమ్యూనిస్టు ఐక్యత కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో మనువాద బిజెపి నియంతృత్వ బిఆర్ఎస్ ఇతర బూర్జువా ఆధ్వర్యంలో పోటి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కన్నం వెంకన్న, రాష్ట్ర కమిటి సభ్యులు నాగెల్లి కొమురయ్య, వంగాల రాగసుధ, జిల్లా కమిటీ సభ్యులు జన్ను రమేష్, డివిజన్ నాయకులు బత్తిని కుమారస్వామి, గనిపాక బిందు, కుక్కల యాకయ్య, బెల్లంపల్లి భారతి, పెరుక వంశీ, సాహారిక తదితరులతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కేసిఆర్‌కి రుణపడి ఉంటాం

**నల్లబెల్లి, మే 3, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌కు గౌడకులస్తులు ఎప్పటికి రుణపడి ఉంటామని గౌడ సంఘం మండల అధ్యక్షులు ఊడుగుల ప్రవీణ్‌గౌడ్ అన్నారు. బుదవారం తెలంగాణ కల్లుగీత కార్మికులు ఐదు లక్షల ప్రమాద బీమా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు నల్లబెల్లి క్రాస్ రోడ్డు వద్ద ముఖ్యమంత్రి కేసిఆర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం ఎంతో హర్షనీయమైనదని, గౌడన్నల సంక్షేమానికి వారి కుటుంబాల అండ కోసం ఆయన తీసుకున్న ప్రత్యేక చొరవ పట్ల వారు కృతజ్ఞతలను తెలిపారు. ఈ కార్యక్రమంలో సట్ల శ్రీనివాస్, తిప్పని లింగమూర్తి, రవీందర్, తోటకూరి దేవేందర్, చింతనూరి సూర్యనారాయణ, కక్కెర్ల క్రిష్ణ, సురేష్, సమ్మయ్య, జూనూరి అశోక్, బొనగాని మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు శ్రీహనుమాన్ శోభాయాత్ర నగర సంకీర్తన

## ఎమ్మెల్యే పెద్ది ఆధ్వర్యంలో అన్నదానం

**నర్సంపేట, మే 3, ప్రభాతవార్త**



రేపు(05-05-2023) శుక్రవారం ఉదయం 7గం.కు శివాంజనేయ ఆలయంలో శ్రీహనుమాన్ నగర సంకీర్తన శోభయాత్ర మహా అన్నదానం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమానికి హనుమాన్ భక్తులు, స్వాములు అన్ని వర్గాల ప్రజలు శుక్రవారం జరుగు కార్యక్రమానికి భక్తులు పాల్గొని అంజనేయస్వామి కృపకు పాత్రులు కాగలనరి మహాఅన్నదాన కార్యక్రమంలో కోరారు. ఈ కార్యక్రమంలో గోనె యువరాజు, మాజీ కౌన్సిలర్, మండల శ్రీనివాస్‌స్వామి, గిరిధర్, హనుమాన్ గురుస్వామి, కానుగంటి రాజన్నస్వామి, సత్తు అశోక్‌స్వామి, స్వాములు గుర్రం వెంకన్న, తక్కలపల్లి సంపత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట, మే 3, ప్రభాతవార్త**

నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కేంద్రంలో బుదవారం మొక్కల కొనుగోలు కేంద్రాన్ని మార్క్ ఫెడ్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు మొక్కలను నేరుగా మార్కెట్ కేంద్రంగా విక్రయించాలని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్‌ఫెడ్ అధికారులు, మార్కెట్ అధికారులు ఫ్యాక్స్ చైర్మన్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాంపూర్ బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాలు ప్రారంభం

**-ఘనంగా విగ్రహాల ఆహ్వాన కార్యక్రమం**

**-దేవతామూర్తులకు అపూర్వ స్వాగతం**



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** మండలంలోని పసర పంచాయతీ రాంపూర్ గ్రామంలో బొడ్రాయి వేడుకలు బుధవారం దేవత మూర్తుల విగ్రహాలను తీసుకురావడంతో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. పెట్రోల్ బంక్ కోటగడ్డ క్రాస్ రోడ్డు నుండి మొదలుపెట్టి అభ్యుదయ కాలనీ వరకు దేవతామూర్ల విగ్రహాలను పూల రథంలో తయారుచేసిన వాహనంలో ఉంచి దారి పొడవునా నీటిని చల్లుతూ పూలను చల్లుతూ కోలాట నృత్యాలు మంగళవాద్యాల మధ్య ఊరేగింపుగా ప్రతిష్టాపన స్థలానికి తరలించారు. మహిళలు నూతన వస్త్రాలు ధరించి నూతన పాత్రలతో నీటిని తీసుకువచ్చి శ్రీదేవి భూదేవి నాభిశిల బొడ్రాయికి అభిషేకం చేయడం గ్రామంలో నూతన వరవడిని సృష్టించింది. ఎంతో ప్రీతిపాతంగా కోలాటాలు నృత్యాలు మంగలవాద్యాల మధ్య నడుస్తున్న క్రతువు గ్రామస్తులు భక్తి పారవశ్యంలో మునిగి తేలిపోయారు. గురువారం నుండి ప్రచారంలో పేర్కొన్న విధంగా ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బొడ్రాయి కమిటీ అధ్యక్షులు ఈదునూరి వెంకటు పాపిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని దైవ కార్యక్రమంగానే భావించి రాంపూర్, పసరా నాగారం గ్రామస్తులందరూ పాల్గొని ఐకమత్యంగా విజయవంతంగా పూర్తి చేద్దామని అన్నారు. అన్యదా భివించకూడదని మరో మారు విజ్ఞప్తి చేశారు.

# చికెన్ వ్యాపారానికి అడ్డుగా రామాలయం వై జంక్షన్

**-నిబంధనలకు తిలోదకాలు ఇచ్చిన వ్యాపారులు**

**-పట్టించుకోని అధికారులు**

**-కర్ర సాంబశివరెడ్డి మాజీ వార్డు సభ్యుడు**

**గోవిందరావుపేట ప్రభాతవార్త:** పసర గ్రామంలోని మేడారం వెళ్లే రహదారిలో రామాలయం పక్కనే గల వై జంక్షన్ చికెన్ వ్యాపారానికి అడ్డాగా మారింది. వ్యాపారులు విచ్చలవిడిగా అమ్మకాలు జరపడం వ్యర్థాలను రోడ్లపై పడి వేయడంతో పదుల సంఖ్యలో చికెన్ దుకాణాల వద్ద కుక్కలు ఒక్క దగ్గర చేరి ఆ వ్యర్థాలను రామాలయం దగ్గర పడివేడంతో ఆలయ దర్శనానికి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శ్రీ ఆంజనేయ దేవాలయానికి అతి దగ్గరగా చికెన్ సెంటర్లు ఉండడంతో మే నెలలో ఆంజనేయ మాల ధరించిన భక్తులు నిత్యం అక్కడ పూజా కార్యక్రమాల కోసం ఉదయం, సాయంత్రం వచ్చిపోతున్న సందర్భాల్లో కుక్కలు చికెన్ వ్యర్థాలను పడివేయడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేవాలయానికి మాంసం దుకానాలు దూరంలో ఉండే పరిమితి ఉంటుంది కానీ ఇక్కడ అతి దగ్గరగా ఉండడంతో కుక్కలు మాంసం వ్యర్థాలను తీసుకువచ్చి గుడి ముందట పడి వేస్తున్నాయి. గతంలో గుడి దగ్గర నుండి చికెన్ సెంటర్‌లను తొలగించాలని, పలుమార్లు వేస్తున్నాయి. గతంలో గుడి దగ్గర నుండి చికెన్ సెంటర్‌లను తొలగించాలని, పలుమార్లు ఫిర్యాదులు చేసిన కూడా గ్రామపంచాయతీ అధికారులు పట్టింపు లేకుండా ఉన్నారు. పై విషయమై మాజీ వార్డు సభ్యుడు కర్ర సాంబశివరెడ్డి మాట్లాడుతూ.. దేవాలయానికి దూరంగా చికెన్ సెంటర్లు తరలించాలని గ్రామపంచాయతీ వారు తీర్మానం చేశారు. ఆనాటి కలెక్టర్ వెంటనే తరలించాలని ఆదేశించినప్పటికీ గ్రామపంచాయతీ వారు ఎలాంటి చర్యలు నేటి వరకు తీసుకలేదని, ఇకనైనా అధికారులు వెంటనే స్పందించి దేవాలయంకి దూరంగా చికెన్ సెంటర్లు తరలించాలని ఆయన డిమాండ్ చేశారు. దీనిపై కొంతమంది అధికారులు రామాలయానికి దూరంగానే ఉన్నాయని, కొంతమంది దాటివేత సమాధానాలు ఇవ్వడంతో వ్యాపారుల ఆగడాలకు హద్దు లేకుండా పోయింది. అధికారుల అండ చూసుకొనే వ్యాపారులు దేవాలయం సమీపంలో విచ్చల వీడిగా అమ్మకాలు కొన సాగిస్తూ జిల్లాలోనే ఎక్కడలేని విధంగా కేజీకి రూ.60 నుండి రూ.80 అధిక ధరకు అమ్ముతూ ఇష్టముంటే కొనండి లేకుంటే పోండి అనే రీతిలో అమ్మకాలు కొనసాగిసు ్తన్నారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా, పత్రికలలో ఎన్ని కథనాలు వచ్చినా ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారులకు ప్రజాప్రతినిధుల, అధికారుల అండదండలు ఉండడం వలన



వారు రెచ్చిపోయి ఇష్ట రాజ్యాంగ అమ్మకాలు జరుపుతున్నారని, ఇంత జరుగుతున్న ప్రజాప్రతినిధులు మిన్న కుండిపోవడంపై, ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఉన్నత అధికారులు వెంటనే స్పందించి దేవాలయానికి దూరంగా అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోని పేపర్ ధరకే చికెన్ విక్రయాలు జరిగేలా చూడాలని గ్రామంలోని ప్రజలు వినియోగదారులు కోరుకుం టున్నారు.

# జేపీఎస్‌ల సమ్మెకు ఎంఎస్‌పి మద్దతు

**జూనియర్ పంచాయతీ కార్యదర్శులను**

**ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలి**

**జన్ను రవి మాదిగ, నెమలి నర్సయ్య మాదిగ**

**ములుగు, మే 3, ప్రభాతవార్త :** జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని ఎంఎస్‌పి ములుగు నియోజకవర్గ కో ఆర్డినేటర్ జన్ను రవి మాదిగ, గ్రామ పంచాయతీ మహజన పారిశుధ్య కార్మికుల మరియు ఉద్యోగుల సమాఖ్య వ్యవస్థాపక కో ఆర్డినేటర్ నెమలి నర్సయ్య మాదిగలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యను మంద క్రిష్ణ మాదిగ దృష్టికి తీసుకుపోయి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువస్తామని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులను పర్మినెంట్ చేస్తామని హామి ఇచ్చిన సిఎం కేసిఆర్ ఇంత వరకు అమలు చేయకపోవడం విడ్డూరంగా ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కింది స్థాయి ఉద్యోగులను అన్ని విధాలుగా



ఆదుకోవాలని, గ్రామ పంచాయతీ కార్యదర్శు లతో పాటు మహాజన పారిశుధ ్య కార్మికులను కూడా పర్మినెంట్ చేయాలని అన్నారు. ఒక వేళ సమస్యను పరిష్కరించకుంటే తాము ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం జిల్లా అధికార ప్రతినిధి నవుదూరి విజయలక్ష్మీ, ఎంఎస్‌పి కార్యకర్త పడిదల అరవింద్ మాదిగ, ఎంఆర్‌పీఎస్ నాయకులు కోగిల సాంబయ్య మాదిగలు పాల్గొన్నారు.

## ములుగు వార్త

# జర్నలిస్టులకు ప్రభుత్వ పథకాలు అమలు చేయాలి

**-కన్నాయిగూడెం మీడియా ప్రతినిధి**



**కన్నాయిగూడెం ప్రభాతవార్త:** ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటున్న జర్నలిస్టులకు ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని కన్నాయిగూడెం మీడియా ప్రతినిధి జనగాం దుర్గారావు ప్రకటనలో పేర్కొన్నారు. కన్నాయిగూడెం ఏజెన్సీ మండలంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని, అలాగే దళిత జర్నలిస్టులకు దళిత బంధు రెండవ విడత కార్యక్రమంలో దళిత బంధు పథకం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కన్నాయిగూడెం మండలంలో జర్నలిస్టులు వ్యవసాయం లేదా వ్యవసాయ కూలీల పనిచేస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటు ఎలాంటి పారితోషికం ఆశించకుండా నిస్వార్ధంగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్నారని అన్నారు. అలాగే దళిత బంధు రెండో విడత కార్యక్రమంలో మండలంలోని దళిత జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తూ దళిత బంధు పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నిరుద్యోగులకు స్టడీ మెటీరియల్ అందజేసిన దేవ్‌సింగ్

**లక్ష్య సిద్ధికి విద్యార్థులు పాటుపడాలి**

**ప్రజా సేవకులు భూక్య దేవ్ సింగ్**

ములుగు, మే 3, ప్రభాతవార్త :



ములుగు జిల్లా కేంద్రంలో నియోజకవర్గంలోని తొమ్మిది మండలాల నుండి వచ్చిన సుమారు 150 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ప్రజాసేవకులు భూక్య దేవ్ సింగ్ గ్రూప్ 2, గ్రూప్ 4 స్టడీ మెటీరియల్‌ను అందించడం జరిగింది. ఈ సందర్భంగా దేవ్ సింగ్ మాట్లాడుతూ రెండు నెలలుగా తొమ్మిది మండలాలలో 6 వేలకు పైగా నిరుద్యోగ యువతీ యువకులకు ఈ స్టడీ మెటీరియల్‌ను అందజేస్తున్నామని తెలిపారు. ములుగు నియోజకవర్గం మార్పు కోసం చదువుకున్న యువతరం కోసం ముందుండాలని ఆయన పిలుపునిచా ్చరు. రాజకీయ నాయకుల మాటలకు మోసపోవద్దని, మీ అందరి జీవితాలు నిలబెట్టే విధంగా మీ భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించే వారికి రానున్న ఎన్నికల్లో పట్టం కట్టాలని ఆయన అన్నారు. గత రెండు సంవత్సరాల నుండి నేను చేస్తున్న కార్యక్రమాలకు ములుగు నియోజకవర్గ ప్రజల నుంచి వస్తున్న ప్రజాధారణ చాలా గొప్పదని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక ్కరు కష్టపడి చదివి మీరు అనుకున్న లక్ష్యాలను చేరుకొని ది యువతీ యుజీవితాలను నిలబెట్టుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం స్టడీ మెటీరియల్ తీసుకున్న యువతీ యువకులు మాట్లాడుతూ ములుగు చరిత్రలో ప్రజల జీవితాలు మార్చేందుకు, విద్యార్థుల భవిష్యత్తకు బంగారు బాటలు వేయడానికి ఇప్పటి వరకు ఏ నాయకుడు చేయలేని మంచి పనుల చేస్తున్నారని తెలిపారు. మీరు చేస్తున్న విశిష్ట సేవలకు వచ్చే ఎన్నికల్లో మేమంతా ఓ సైనికుల్లా పనిచేసి మీ గెలుపుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త దొంతి విజేందర్ రెడ్డి, రాజు కుమార్, గణేష్ లతో పాటు దాదాపు 15 మంది యువతీ యువకులు పాల్గొన్నారు.

## కార్మికుల క్వార్టర్స్‌ను ఇతరులను కేటాయించేందుకు కుట్ర



**భూపాలపల్లి, మే03, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియాలో నూతనంగా నిర్మించిన రామప్ప క్వార్టర్స్ ను ఇతరులకు కేటాయించుటకు కుట్ర జరుగుతుందని ఐఎన్‌టియుసి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య ఆరోపించారు. రామప్ప కాలనీకి చెందిన క్వార్టర్స్ ను సింగరేణి క్వార్టర్స్ ను కార్మికులకు అలాట్‌మెంట్ చేయాలని కోరుతూ ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావుకు వినత పత్రం అందజేశారు. అనంతరం జోగ బుచ్చయ్య మాట్లాడుతూ సింగరేణి సంస్థ నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్ రూం క్వార్టర్స్ ను రాజకీయ , ప్రభుత్వ ఒత్తిడి మేరకు సింగరేణేతరులకు కేటాయించుటకు రంగం సిద్ధం చేస్తుందన్నారు. కార్మికులు క్వార్టర్స్ లేక అద్దె ఇండ్లలో ఉంటున్నారనే కారణంతో నూతనంగా 994 క్వార్టర్స్ ను నిర్మించటం జరిగిందని అన్నారు. రామప్ప కాలనీలో బ్యారక్స్ లలో నివసిస్తున్న వారికి 2 శాతం హెచ్ఆర్ఎ చెల్లిస్తున్నందున మొదట ప్రాధాన్యత కల్పించాలని, భూపాలపల్లి ఏరియాలో క్వార్టర్స్ కొరత ఉన్నందున కార్మికులు అద్దె ఇండ్లలో ఉంటున్నందున గతంలో కేటాయించిన క్వార్టర్స్ ను సైతం రద్దు చేసి సింగరేణిలో పనిచేస్తున్న వారికి మాత్రమే కేటాయించుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కౌన్సిలింగ్ విధానంలో కాకుండా సీనియారిటి ప్రకారం న్యాయబద్ధంగా క్వార్టర్స్ ను అలాట్‌మెంట్ చేయాలని డిమాండ్ చేశారు. భూపాలపల్లి ఏరియాలో సింగరేణి గుర్తింపు సంఘం, ప్రాతినిధ్య సంఘం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని, కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సింగరేణి కార్మికుల కోసం నిర్మించిన క్వార్టర్స్ ను రెండు కార్మిక సంఘాల వైఫల్యం వలన సింగరేణేతరులకు కేటాయించటం జరిగిందని వెల్లడించారు. కార్మికులకు జరుగుతున్న మోసాలను ఐఎన్‌టియుసి అడ్డుకుంటుందని జోగ బుచ్చయ్య అన్నారు. ఈ సమావేశంలో నాయకులు వేణుగోపాల్ యాదవ్, సిరంగి రాజయ్య, బండి శ్రీనివాస్, పొనగంటి క్రిష్ణ, సిహెచ్ లక్ష్మినారాయణ, రాజయ్య పాల్గొన్నారు.

### కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న

## ప్రజా విధానాపై ప్రజలకు చేరవేయాలి

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరవేయాలని హనుమకొండ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ ముస్తాక్‌నేహల్, హన్మకొండ జిల్లా సోషల్



మీడియా కోఆర్డినేటర్ కేతిడి దీపక్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి పెట్టెం నవీన్, టిపిసిసి సోషల్‌మీడియా పార్లమెంట్ ఇంచార్జి మహేష్బబు, వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఉన్న సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను సోషల్‌మీడియా మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరవేసి ప్రజలను చైతన్యవంతులను చేయాలని ఎన్నికల వేల అనేక హామీలు గుప్పించి అధికారంలోకి రాగానే ఈ రెండు ప్రభుత్వాలు వాటిని తొంగలో తొక్కాయన్నారు. సార్వత్రిక ఎన్నికలకు ఇంకా ఆరు మాసాల సమయం ఉన్నందున కార్యకర్తలందరు ఇప్పటి నుండే ఎన్నికలు సమయత్తం కావాల్సిన అవసరం ఉందని, కష్టపడే వారికి పార్టీ పరంగా ప్రత్యేక గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రతి ఒక్కరు శక్తి మేరకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐయూడబ్ల్యూఈసీ జిల్లా అద్యక్షులు గుంటి స్వప్న, నియోజకవర్గ కోఆర్డినేటర్లు, డివిజన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్లు సాంబరాజు, తిరుపతి, సంగం ప్రశాంత్‌రెడ్డి, దొంతుల రాజేష్ పాల్గొన్నారు.

## విద్యుత్ ఆదా భద్రతపై అవగాహన పెంచుకోవాలి..

### జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ - రాకేష్



**కాటారం, మే 3, ప్రభాతవార్త**

విద్యుత్ ఆదా, భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ అన్నారు. కాటారం మండలకేంద్రంలోని విద్యుత్ కార్యాలయం ఆవరణలో ఎన్‌పిడిసిఎల్ ఆధ్వర్యంలో విద్యుత్ భద్రతా, ఆదా సూచనలతో కూడిన పోస్టర్‌ను విద్యుత్ శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యుత్ ఆదా చేసుకుంటే సామాన్యులకు ఆర్థిక భారం తగ్గుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యుత్ భద్రతా, ఆదాపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం అధికారులపై ఉందని, ఈదిశగా ప్రయత్నం చేయాలన్నారు. ఇంట్లో విద్యుత్‌ను ఎక్కువగా వంటింట్లోనే ఉపయోగిస్తామని, ప్రతి గృహిణికి విద్యుత్ ఆదా, భద్రతపై అవగాహన అవసరం ఉండాలన్నారు. అలాగే విద్యుత్ భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటిస్తే ప్రమాదాల నివారణ సాధ్యమని, అవగాహన లోపంతోనే అనేక విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వారు వివరించారు. విద్యుత్ వినియోగంలో అధికారుల సూచనలు, సలహాలు పాటిస్తే ప్రయోజనం కల్గుతుందన్నారు. ప్రతి ఒక్కరూ విద్యుత్ పొదుపుతో పాటు భద్రతపై అవగాహన కల్గి ఉండాలని వారు సూచించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు ఎంపిపి పంతకాని సమ్మయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, ఎంపిటీసీ తోట జనార్ధన్, చిదినేపల్లి యంపిటీసీ మహేష్ రవీందర్ రావు, విద్యుత్ ఏడిఈ డి.నాగరాజు, ఏఈ బి.మేఘనాథ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, సోషల్ మీడియా ఇంచార్జ్ వంగల రాజేంద్ర చారి, మండల ఉపాధ్యక్షుడు గాలి సదువలి, ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు గంట సమ్మయ్య, నాయకులు నరివెద్ది శ్రీనివాస్, దుర్గారావు, రజాకర్, క్రాంతి, వెంకటస్వామి, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోపా రాష్ట్ర అధ్యక్షునిగా ఘనసన్మానం

**ఖిలావరంగల్, మే3, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర పోపా రాష్ట్ర అధ్యక్షునిగా శామంతుల శ్రీనివాస్ ఎన్నికకాగా మహాలక్ష్మి వివార్ సంఘం ఆధ్వర్యంలో శాలువ కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. పద్మశాలిల అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు బుధారపు శ్రీనివాస్, సింగం అశోక్, కుడికాల మనోహర్, కందగట్ల గణేష్, వడ్డేపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## అర్హతలు పెంచుకోండి..

### కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్



**ఎడ్యుకేషన్ కేయూ, మే3 ప్రభాతవార్త :**

అర్హతలు పెంచుకోండి అని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ మహిళా కళాశాల ఒప్పంద అధ్యాపకురాలు జి.మధుశ్రీ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో "కంట్రోలింగ్ ఐపీ ఫాల్స్ ఫయింగ్ యూసింగ్ రియలైస్టిక్ సిమ్యులేషన్" అనే అంశంలో విభాగ ఆచార్యులు ఆచార్య సీవి గురురావు పర్యవేక్షణలో డాక్టరేట్ పొందిన సందర్భంగా వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు అభినందించారు. ఈసందర్భంగా పలువురు బోధనా,బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ జి.మధుశ్రీని అభినందించారు.

## కామర్స్‌అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ పరిశోధకురాలు భార్గవి కి డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, మే3 ప్రభాతవార్త :**



కాకతీయ విశ్వవిద్యాలయ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ పరిశోధకురాలు చిట్టిమళ్ల భార్గవి కి విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు డాక్టర్ చిట్టిమళ్ల భార్గవీ "ప్రొడక్టివిటి అండ్ ప్రాఫిటబిలిటి ఆఫ్ సెలెక్ట్ బ్యాంక్స్ ఇన్ ఇండియా" అనే అంశంపై విభాగ పర్యవేక్షకులు డాక్టర్ జి.శశిధర్‌రావు పర్యవేక్షణలో పూర్తి చేశారు. వరంగల్‌కు చెందిన డాక్టర్ చిట్టిమళ్ల భార్గవి ప్రస్తుతం వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీ ఎం.బి.ఎ విభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్నారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది డాక్టర్ చిట్టిమళ్ల భార్గవిని అభినందించారు.

## కంటివెలుగు శిబిరాలను ఆకస్మిక తనికీచేసిన జిల్లా కలెక్టర్

**జనగామ టౌన్, మే3 ప్రభాతవార్త :**

జనగామ పట్టణంలోని 23, 27వార్డులు, ప్రభుత్వ పాఠశాల, సాన్‌మారియా హైస్కూల్‌లో నిర్వహిస్తున్న కంటివెలుగు శిబిరాలను బుధవారం అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. అనంతరం శిబిరాలలో ఏర్పాటు చేసిన సదుపాయాల గురించి సంబంధిత వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. క్యాంపులకు వచ్చే ప్రజల కోసం మౌళిక సదుపాయాలు కల్పించాలని, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్యసేవలు అందించాలని వారికి సంబంధించిన వైద్యపరీక్షల ఆధారంగా కళ్ల అద్దాలను పంపిణీ చేయాలని, అధిక సైట్ ఉన్నవారికి మెరుగైన వైద్యంకోసం సిఫారసు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యఅధికారి డాక్టర్ రవీందర్‌గౌడ్, కంటివెలుగు ప్రత్యేక అధికారి డాక్టర్ ఆశాజ్యోతి, సంబంధిత వైద్యాధికారులు పాల్గొన్నారు.



# ముదురుతున్న రెండు గ్రామాల గెట్టు పంచాయితీ

### పంచాయితీ తేలే దాకా వెంచర్ అపాలిసిందే
### కలెక్టర్ కు పిర్యాదు చేసినా పంట్టింపు లేదు
### పరిష్కారం చూపాలని గ్రామస్థులు డిమాండ్



**ఎల్కతుర్తి ప్రభాతవార్త మే 03:**
ఎల్కతుర్తి మండలంలోని చింతలపల్లి గ్రామ నివాసులు ఎన్నో ఏళ్ల నుంచి సమస్య కొనసాగుతుంది. ఎల్కతుర్తికి చింతలపల్లికి ఉన్న భూమి హద్దుల సమస్య పలుమార్లు కలెక్టర్ ఆర్డిఒకు స్థానికి తాసిల్దార్‌కు ఫిర్యాదు చేసినట్లు గ్రామ సర్పంచ్ కుడితాడు అనిత ఎంపీటీసీ బొంకూరి రజిత అన్నారు చింతలపల్లి గ్రామానికి సంబంధించిన భూ వివాదంపై గ్రామస్థులు భగ్గు మంటున్నారు. చింతలపల్లికి సంబంధించిన అదాయం ఎల్కతుర్తి గ్రామ పంచాయతీకి వెల్లుతుందని మా హద్దు సంబంధించింది చింతలపల్లి గ్రామ అభివృద్ధిలో దూరంగా ఉందని భవిష్యత్తులో హద్దులు లేక తీవ్రంగా ఇబ్బంది పడాల్సి వస్తుందని అన్నారు. దంతాయపల్లి గ్రామం పూర్వం చింతలపల్లి శివారాలో ఉన్నందున ఆ యొక్క భూములు వెంచర్ మెడల్ పాఠశాల మొత్తం చింతలపల్లి గ్రామంలో విలీనమైందని అక్కడున్న భూములు చింతలపల్లి శివారులో ఉన్నందున ప్రస్తుతము ఎలుకతుర్తి శివారు అని రాసుకో వడం వల్ల వివాదం తెరపైకి వచ్చింది. ప్రస్తుతం మోడల్ స్కూల్ వెంచర్ లాంటివి చింతలపల్లి లో ఉన్నందున ఎలుకతుర్తి శివారు అని రాయడం దురదృష్ట కరమని గ్రామ పంచాయతీ నిధులతో మోడల్ స్కూల్‌కు రోడ్డు కూడా వేయించామాని మెడల్ పాఠశాలకు చింతలపల్లి గ్రామ పంచాయితీ నుండి పనులు కూడా చేశామని ఎంపీటీసీ సర్పంచి మీడియాకు వివరించారు. చింతలపల్లి గ్రామానికి వచ్చే ఆదాయం దుర్వినియోగం అవుతుందని గ్రామస్తులు తెలిపారు. పరిష్కరించక పోతే గ్రామస్థుల కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించి అమర నిరాహార దీక్షకు సిద్ధపడుతామని ఈ సంధర్భంగా అన్నారు. సోమవారం రోజన బిజెపి నాయకులు జె.ఎస్.రెడ్డి బిజెపి గ్రామ అధ్యక్షులు కొడతాడు రాజు మాజీ సర్పంచ్ సుధాకర్ రావు స్థలం దగ్గర పరిశీలించగా చింతలపల్లి గ్రామానికి అన్యాయం జరుగుతుందని చింతలపల్లి ఎలుకతుర్తి గ్రామాల సమస్యలు తేలేవరకు వెంచర్ పనులను ఆపాలని అన్నారు.

# అజంజాహి స్థలంలోనే ఇంటి స్థలాలు ఇవ్వాలి

**మామునూర్ ప్రభాతవార్త మే 03:**
అజంజాహి మిల్లులో పని చేసిన కార్మికులకు అజంజాహి మిల్లుకు సంబంధించిన స్థలంలోనే ఇంటి స్థలాలు ఇవ్వాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. 2002 సంవత్సరం వరకు పని చేసిన మిల్లు కార్మికులకు ఇంటి స్థలాల కోసం కోర్టు మెట్లు ఎక్కడం వలన అక్టోబర్ 2021 సుప్రీంకోర్టు మిల్లు కార్మికులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని తీర్పు ఇచ్చింది. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారమే అజంజాహి మిల్లు భూమిలోనే మాకు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరుతున్నారు. నూటికి నూరు శాతం కార్మికులు ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్, సి పి, జిల్లా ప్రభుత్వ యంత్రాంగం రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు దృష్టిలో పెట్టుకోవాలని అన్నారు. ఈ 18 సంవత్సరాల పోరాటం అజంజాహి మిల్లు భూమి కోసమే అనే విషయము దృష్టిలో పెట్టుకొని వెంటనే కార్మికులకు ఇంటి స్థలాలు పంపిణీ చేసి పని ప్రారంభించాలని కోరుతున్నారు. జిల్లా ప్రభుత్వ అధికారులు కావాలని మమ్మల్ని నగరానికి దూరంగా, ఏ వసతులు లేని చెటుకు పంపివేయాని చూస్తే మళ్లి కోర్టు మెల్లు ఎక్కుతామని పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఇదే విషయంమై అజంజాహి మిల్లు కమిటీ కార్మికులు ప్రతి ప్రభుత్వ అధికారులను కలిసి తమ గోడును వెల్లబోసుకుంటున్నారు.



# సిబిసి చిల్డ్రన్ బైబిల్ స్కూల్ శిక్షణ తరగతులు



### పాల్గొన్న స్థానిక కార్పొరేటర్

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
గ్రేటర్ వరంగల్ మహానగరం 22వ డివిజన్‌లోని ఐపిసి క్రీస్తుపురం పోచమ్మమైదాన్ వరంగల్ చర్చి ఆవరణంలో సిబిసి చిల్డ్రన్స్ బైబిల్ స్కూల్స్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించిన జన్ను మేరి భాస్కర్, సండే స్కూల్స్ టీచర్స్ వేద కుమారి, సరిత, కెరూబ, మేఘన, జుసాత, మానస, కీర్తన, నిఖిత, షాలోమ్, కలిసి పిల్లలకు పాటలు, స్కిట్, డ్యాన్స్ ఆత్మీయంగా బైబిల్ వాఖ్యములను గూర్చి బోధించారు. పిల్లలు ఎంతో ఆసక్తితో దేవునిమహిను పరుస్తూ ఘనపరుస్తూ ప్రభువును ఆరాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సంఘ కాపరి ఎమ్మెస్ సామ్యేల్, స్థానిక 22వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ బస్వరాజు కుమారస్వామి, పిల్లలకు స్నాక్స్ అందించారు. సేవా భారత్ కోఆర్డినేటర్ మట్టెవాడ ప్రవీణ్‌కుమార్, సేవా భారత్ ప్రతినిధి, పాస్టర్ ప్రభుక్రిరణ్, జన్నుప్రసాద్, విక్టరీ యెహోషువ సంఘ కమిటీ మెంబర్స్ వైస్ ప్రెసిడెంట్ జన్ను ప్రకాశం, సెక్రటరీ జన్ను భాస్కర్, ట్రెజరర్ జన్ను చిన్న, సుధాకర్, జాయింట్ సెక్రటరీ జన్ను యోసెఫ్ రాజ్, జాయింట్ ట్రెజరర్ జన్ను ప్రమోద్, సంఘ పెద్దలు, విశ్వాసులు పాల్గొన్నారు. అనంతరం తరగతిలో పాల్గొన్న పిల్లలకు జన్ను ప్రశాంత్ రవి, శాంత వీరు పిల్లలకు కిచిడి భోజనం ఉచిత సదుపాయం కల్పించారు.

# 60 రోజుల పాటు
# దిగ్విజయంగా కంటివెలుగు కార్యక్రమం

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
గ్రేటర్ వరంగల్ మహానగరం 27వ డివిజన్‌లోని బాపూజి కమ్యూనిటీ హాల్ నందు గత రెండు నెలలుగా నిర్వహిస్తున్నటువంటి కంటివెలుగు కార్యక్రమం బుదవారం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీఆర్ఎస్ నాయకులు చింతాకుల సునిల్ హాజరయ్యారు. 60 రోజులుగా ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు కంటి అద్దాలను కూడా అందించారు. ఈ కంటివెలుగు కార్యక్రమానికి దిగ్విజయంగా పూర్తి చేసనందుకు గాను వైద్య బృందానికి, ఆశా వర్కర్లు, డాక్టర్లు, సానిటరీ సిబ్బందికి స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న చేస్తున్న సీఎం కేసిఆర్‌కు మనమందరం రుణపడి ఉండాలని స్థానిక ప్రజలకు అన్ని విధాలుగా సహకరిస్తూ ఎమ్మెల్యే నరేందర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా 60 రోజుల పాటు విధులు నిర్వర్తించిన వైద్య సిబ్బందిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు యాకన్న, పరమేష్, కూడూరు సత్యానంద్, మురళి, సాగర్, విజయ్, వంశీ క్రాంతి, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.






# క్రీడలకు పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్

### నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి



**వరంగల్, ప్రభాతవార్త మే 03:**
పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు గ్రేటర్ వరంగల్ పరిధిలోని 4 నియోజకవర్గాల్లోని 4 మిని స్టేడియాల్లో 52 క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయనున్నట్లు నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి తెలిపారు. బుధవారం బల్దియా ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ యవత శారీరకంగా దృఢంగా ఉండాలనే ఉద్దేశంతో పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ వ్యాప్తంగా సుమారు 52 క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. బల్దియా పరిధిలోని 4 నియోజకవర్గాల్లో 4 మినీ స్టేడియంలను ఒక్కొక్కటి 5 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేస్తున్నట్లు, ఈ నెల 5వ తేదీన మంత్రి కేటిఆర్ బల్దియా పరిధిలోని హన్మకొండ, వర్ధన్న పేట నియోజకవర్గాల్లో 2 స్టేడియాలకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. నెల రోజుల పాటు జరిగే ఈ సమ్మర్ క్యాంపు చిన్నారులకు క్రీడలపై ఆసక్తి పెంచడానికి దోహదపడతాయని, ఈ క్యాంప్ ను వినియగించుకుని క్యారం షటిల్, చెస్, టేబుల్, టెన్నిస్, జోడో, యోగా క్రీడలను నేర్చుకోవాలని అన్నారు. కోచ్‌లు ప్రతిరోజు పిల్లలకు బేసిక్‌లు నేర్పాలని, రెగులర్ గా వారు చేర్చుకొనేలా ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శ్రీమతి రిజ్వాన షమీమ్ మసూద్, స్థానిక కార్పొరేటర్ శ్రీమతి దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, అడిషనల్ కమిషనర్లు రవీందర్ యాదవ్, అని సుర్ రషీద్, డీఎఫ్ఓ శంకర్ లింగం, బయలజస్టు మాధవ రెడ్డి, ఈఈ సంజయ్ కుమార్, జేఏసీ చైర్మన్ గౌరీ శంకర్, బల్తియా అధికారులు, కోచ్‌లు, సిబ్బంది, బాల బాలికలు, వారి సంరక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక శాఖ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్

**హసన్‌పర్తి ప్రభాతవార్త మే 03:**
కార్మిక శాఖ వారి ఆధ్వర్యంలో కామన సర్వీస్ సెంటర్ హెల్త్ కేర్ వారు హసన్‌పర్తి ప్రభుత్వ పాఠశాల అవరణంలో మెగా హెల్త్ క్యాంప్ శిభిరం డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ నేతృత్వంలో ఎర్పాటు చేసారు. ఈ శిభిరాన్ని వారు ప్రారంభించగా లేబర్ కార్డు ఉన్న వారు ఈ హెల్త్ క్యాంపులో పాల్గొని అన్ని రాకాల ఆరోగ్య పరీక్షలు చేసుకోవచ్చని తెలిపారు. శ్రమించే కార్మికులు ఆరోగ్యవంతులుగా ఉండుటకై కేంద్ర ప్రభుత్వం ఈ హెల్త్ శిభిరాలని ప్రతీ గ్రామాల లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కార్మికులు ముందస్తు ఆరిగ్య పరీక్షల వల్లన వ్యాదుల బారిన పడకుండా జాగ్రత్త వహించ వచ్చునని మాట్లాడారు. ఈ మెగా హెల్త్ క్యాంపులో హనుమకొండ జిల్లా కోఆర్డినేటర్ జావీద్, జనగామ జిల్లా క్యోంపులో హనుమకొండ జిల్లా కోఆర్డినేటర్ బావీద్, జనగామ జిల్లా కోర్డినేటర్ రామంచ సుమన్, మాజీ వార్డు మెంబర్ తాళ్ల రమేష్ వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.



జనగామ వార్త

# వైభవంగా విగ్రహప్రతిష్ఠ కార్యక్రమాలు



జనగామ టౌన్, మే3 ప్రభాతవార్త : జనగామలోని వైశ్యభవన్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించు కున్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి, నగరేశ్వర, శ్రీసీతారామచంద్రస్వామి ప్రతిష్ఠా మహోత్సవం సందర్భంగా చివరిరోజున బుధవారం శ్రీశ్రీశ్రీ శ్రీమాన్ త్రిదండి అహోబిల జీయర్‌స్వామి దివ్యహస్తములచే ఉదయం యంత్రప్రతిష్ఠా, మూరి ప్రతిష్ఠా, ప్రాణప్రతిష్ఠ చేసి విగ్రహాలను ప్రతిష్ఠించారు. అనంతరం చేసిన అలంకారం తరువాత మహాపూర్ణాహుతి, కలాన్యాసములు, నేత్రోన్మీలనం, దిష్టికుంభం మొదలగు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం ప్రాణప్రతిష్ఠ మహా కుంభాభిషేకం, ప్రథమ పూజ నివేదన హారతి, సర్వదర్శనం నిర్వహించారు. చివరగా సామూహిక శాంతి కళ్యాణం, రుత్విక్ సమ్మా, యజమానులకు మహదాశీర్వచనంతో ఈ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమాలన్నీ ఎంతో వైభవంగా నిర్వహించారు. జనగామలోని వైశ్యకుటుంబాలు ఈ కార్యక్రమంలో పాల్గొని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు పజ్జూరిగోపయ్య, కార్యదర్శి బుద్దరమేష్, కోశాధికారి రామిని రాజేశ్వర్‌లతోపాటు మున్సిపల్ చైర్‌పర్సన్‌పోకల జమున లింగయ్య, కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్రగుప్తా, ఆర్గనైజర్ జైన రమేష్, బిజ్జాల నవీన్, తడకమళ్ల నరసింహరావు, పుల్లూరి శ్రీనివాస్, పజ్జూరి జయహరి, లక్ష్మీనర్సయ్య, కోకల మల్లేశం, సరాబు వీరన్న, తొడుపునూరి ప్రసాద్, యాంసాని శ్రీనివాస్, కాచం సురేష్, మంచన హరీష్, వైశ్యరత్నాల సభ్యులు, జనగామ పురప్రముఖులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గా ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ కడియంశ్రీహరి



స్టేషన్‌ఘన్‌పూర్, మే3 ప్రభాతవార్త : స్టేషన్‌ఘన్‌పూర్ మండలం తాటికొండ గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీకనకదుర్గా అమ్మవారి నూతన ఆలయ విగ్రహ యంత్ర శిఖర ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా బుధవారం మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పాల్గొని అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు నియోజకవర్గంలోని ప్రజలపై, గ్రామాల అభివృద్ధిపై ఉండాలని కోరారు. అందరికి అండగా ఉంటానని అందరి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటు తన సాయశక్తులా సహకారం చేస్తానని అన్నారు. గ్రామస్తులంతా కలిసి ఉత్సవాలను ఎటువంటి ఆటంకాలు లేకుండా ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ఈసందర్భంగా ముదిరాజులు కమ్యునిటీహాల్ నిర్మాణానికి తన నిధుల నుంచి రూ.10లక్షలు మంజూరు చేశారు. అనంతరం ఆలయ అభివృద్ధికి రూ.50వేలు కమిటీ బాధ్యులకు అందచేశారు. అనంతరం గ్రామసర్పంచ్ చల్ల ఉమాదేవి, వైస్ ఎంపీపీ చల్ల సుధీర్‌రెడ్డి ఆలయ అభివృద్ధి కమిటీ బాధ్యులు కడియంను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు రాపోలు మధుసూదన్‌రెడ్డి,నడ, బూర్ల శంకర్, ఐలోని సుధాకర్, ఫతేపూర్ గ్రామసర్పంచ్ రూప్లనాయక్, తాటికొండ ఉపసర్పంచ్ మారపాక రాములు, జిట్టేగూడెం ఉపసర్పంచ్ బానోతు రవీందర్, ముదిరాజు కులపెద్ద నీల వెంకటనర్సు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించాలి



పాలకుర్తి, మే3 ప్రభాతవార్త : మండలకేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించాలని ఎంపీపీ నల్లనాగిరెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ నాగిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ప్రభుత్వ దావఖానాలో వైద్యసిబ్బంది అందుబాటులో లేకపోవడంతో ప్రసూతి కోసం ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లాల్సిన పరిస్థితి ఉందని లక్ష్మీనారాయణపురం ఎంపీటీసీ బెల్లి సోమయ్య సభ దృష్టికి తెచ్చారు. విస్నూర్ ఎంపీటీసీ మాటూరి యాకయ్య మాట్లాడుతూ ఫైలేరియా రోగులకు ఆస్పత్రిలో కొత్తగా ముగ్గురు డాక్టర్లు విధులు నిర్వ హిస్తున్నారని మండల ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించాలని అన్నారు. ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్యను పెంచాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ సరిగా లేదని, పిల్లలకు గర్భిణీలకు పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని ఎంపీపీ తెలిపారు. బమ్మెర గ్రామంలో రోడ్ల మధ్యలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఉందని దానిని తొలగించాలని గతంలో మండలసభ దృష్టికి తీసుకవచ్చినా ఫలితం లేదని, ఈసారైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ట్రాన్స్ ఫార్మర్‌ను తొలగించాలని గ్రామంలో ఉన్న రోడ్లపై ఉన్న విద్యుత్ స్తంభాలు తొలగించాలని గ్రామ సర్పంచ్ జలగం నాగ భూషణం సభ దృష్టికి తెచ్చారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శు లను క్రమబద్దీకరించాలని మండల సభలో ఎంపీపీ నాగిరెడ్డి, ఎంపీడీవో అశోక్‌కుమార్, తహసీల్దార్ పాల్‌సింగ్‌ల దృష్టికి తెచ్చారు. ఈసమావేశంలో వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చూడాలి



లింగాలఘణపురం, మే3 ప్రభాతవార్త : అకాల వడగండ్ల వర్షంతో పంటనష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని మాణిక్యాపురం గ్రామ కార్యదర్శికి బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందచేశారు. మండలంలోని మాణిక్యాపురం బీజేపీ గ్రామశాఖ అధ్యక్షుడు బండ ఆంజనేయులు ఆధ్వర్యంలో అకాల వర్షంతో పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని కోరుతూ వినతిపత్రం అందచేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఘన్‌పూర్ అసెంబ్లీ కన్వీనర్ దూసరి విజయ్‌కుమార్ మాట్లాడుతూ మాణిక్యాపురంగ్రామంలో పంటనష్టపోయిన రైతులకు మొత్తం ఎన్ని ఎకరాలకు అందచేస్తున్నారో వారి జాబితాను బహిరంగపర్చాలని, నిజమైన నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చూడాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో కిసాన్‌మోర్చ మండల అధ్యక్షులు రాగ బాలరాజు, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు సతీష్, గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి రాజేష్, ఉపాధ్యక్షులు కొమురయ్య, నాయకులు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులు ఆర్థికాభివృద్ధిని సాధించాలి

– మత్స్యశాఖ జిల్లా అధికారి బి.నాగులు



స్టేషన్‌ఘన్‌పూర్, మే3 ప్రభాతవార్త : స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలో బుధవారం మత్స్యపారిశ్రామిక సొసైటీలో మత్స్యకారులు సభ్యత్వనమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మత్స్యశాఖ జిల్లా అధికారికి బి.నాగులు హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు. అందులో భాగంగా మత్స్య సొసైటీలో నూతనంగా సభ్యత్వం తీసుకునే వారిని విసురువల, కప్పువల వేయడం చూసిన తరువాతనే సభ్యత్వం ఇవ్వడం జరిగిందన్నారు. సభ్యత్వం తీసుకోవడం వల్ల ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు, బీమా ప్రతీ సభ్యునికి వర్తిస్తుందన్నారు. అదేవిధంగా ప్రమాద బీమా రూ.5లక్షలు ఎక్స్‌గ్రేషియా కూడా వస్తుందని పేర్కొన్నారు. ఈ సభ్యత్వం తీసుకున్న వారి జాబితాను జిల్లా కమిటీ పరిశీలించి రాష్ట్ర కమిటీకి పంపిచండం జరుగుతుందని, జాబితాను రాష్ట్ర కమిటీ పరిశీలించిన తరువాత నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ మత్స్య సొసైటీలో గతంలో 728మంది ఉండగా కొత్తగా 56మంది సభ్యత్వం తీసుకున్నారని వివరించారు. సభ్యత్వ రుసుము కేవలం రూ.55 మాత్రమేనని, గ్రామాల్లో కొత్త సంఘాలకు సహకరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మత్స్యశాఖ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బుస్స మల్లేశం, సీనియర్ ఇన్స్పెక్టర్ పాచ్యనాయక్, ఘన్‌పూర్ మత్స్యసొసైటీ అధ్యక్షుడు మునిగెల వెంకటేశ్వర్లు, కార్యదర్శి గోనెల అనిల్‌కుమార్, ఉపాధ్యక్షుడు నీల రాజు, డైరెక్టర్లు పొన్నం నాగరాజు, మునిగెల రమేష్, కుంభం రాజయ్య, గోనెల కిష్టయ్య, నీల వెంకటాద్రి, గోనెల రాజయ్య, గోనెల చందు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు సన్మానం

స్టేషన్‌ఘన్‌పూర్, మే3 ప్రభాతవార్త : ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలో ఘన్‌పూర్, చిల్పూర్‌కు చెందిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులను కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందచేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేసేది జర్నలిస్టులు మాత్రమేనని అన్నారు. కార్యక్రమంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బేతి జేపాల్‌రెడ్డి, చింత ఏసుదాస్, జర్నలిస్టులు పాల్గొన్నారు.



# కొనసాగుతున్న దుర్గామాత ఆలయంవద్ద పూజలు

**రఘునాథపల్లి, మే3 ప్రభాతవార్త :**
గ్రామదేవతల పండుగ సందర్భంగా రెండురోజులు ప్రార ంభమైన పూజా కార్యక్రమాలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని దుర్గామాత ఆలయం వద్ద వేదపండితులైన గ్రామ పురోహితులు చొల్లేటి వెంకటరమణ శర్మ, చొల్లేటి సంతోష్ శర్మ ఆచార్యత్వంలో కూచి వెంకటసాయి ప్రసాద్‌శర్మ, అనంతసాగర్ సరస్వతి దేవి దేవాలయ ప్రధాని పూజారి విద్యాధర శర్మ, చంద్రశేఖర శర్మ వేదమంత్రోచ్చారణల మధ్య ఉదయం పూజ ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన పూజా కార్యక్రమాల్లో గణపతిపూజ, పుణ్యాహవచనం, రక్షాబధనం, అంకురార్పణం, నాంది, యాగశాల ప్రవేశం, అఖండదీప స్థాపన, అగ్నిప్రతిష్ఠ, మంటపారాధన, షోడశస్తంభ పూజలు నిర్వహించగా పూజలో స్థానిక సర్పంచ్ పోకల శివకుమార్-లావణ్య దంపతులు పాల్గొన్నారు. అదేవిధంగా సాయం త్రం ఆవాహిత దేవత పూజ, నామపూర్వక హోమాలు, జలది వాసం, రాదోపచారాలు, మహానై వేద్యం, మంగళహారతి, మంత్ర పుష్పం లాంటి పూజా కార్య క్రమాలు నిర్వహించడం జరిగింది. జలదివాసం కార్యక్ర మానికి సాయంత్రం గ్రామంలోని మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో బిందెలలో నీళ్ల తీసుకుని మంగళహారతులు దుర్గామాత ఆలయం వద్ద చేరుకుని పూజా కార్యక్రమాల్లో పాల్గొని దేవత విగ్రహాలకు నీళ్లపోయడం జరిగింది. ఈ పూజ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు మారజోడు రాంబాబు, గ్రామ మాజీ సర్పంచ్ చీమలపాటి మల్లయ్య, ఉత్సవ కమిటీ



నిర్వాహకులు పోరెడ్డి రాఘవరెడ్డి, శ్రీహరి, చీమలపాటి శ్రీనివాస్, మర్కాల వెంకటరెడ్డి, రంగురాజు, బిర్రు మధు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి వార్త

## 27వార్డులో ప్రారంభమైన కంటివెలుగు శిబిరం




**జనగామ, మే3 ప్రభాతవార్త :**
కంటివెలుగు శిబిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని 27వ వార్డు కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్తా తెలిపారు. జనగామ పట్టణంలోని 27వార్డులో కంటివెలుగు శిబిరంను బుధవారం ప్రారంభించి 83మందికి కంటి పరీక్షలు చేశారు. ఈసందర్భంగా కౌన్సిలర్ హరిశ్చంద్రగుప్తా మాట్లాడుతూ వార్డులో ఐదురోజుల పాటు నిర్వహించే కంటివెలుగు శిబిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, శని, ఆదివారాలు సెలవు అని, 18సంవత్సరాలు పైబడిన వారికి మాత్రమే ఈ అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ రఘు వంశీ, డాటాఎంట్రీ పాండరీ గణేష్ శ్రీదేవి, ఏఎన్ఎం ఉపేంద్ర,ఆశా వర్కర్లు సుజాత, రాజమణి, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేరాజయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన బోయినిరాజు



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యను మర్యాదపూర్వకంగా కలిసినట్లు లింగాలఘణపురం మండల అధికార ప్రతినిధి బోయిని రాజు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హన్మకొండలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యను నియోజకవర్గ వర్క్స్ కమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్‌తో కలిసి మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని భవిష్యత్‌లో ఎన్నికలకు కార్యకర్తలను కార్యోన్ముక్తులను చేయాలని సూచించినట్లు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఎంపీటీసీ తీగల సిద్దు, తీగల శ్రీనివాస్, బొల్లంపల్లి మహేందర్, బీఆర్ఎస్ రాష్ట్ర యువనాయకులు కొత్తకొండ గంగాధర్ ఉన్నారు.

## కొత్తపల్లిలో పూర్తయిన డబుల్‌బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక



**స్టేషన్‌ఘన్‌పూర్, మే3 ప్రభాతవార్త :**
స్టేషన్‌ఘన్‌పూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో డబుల్‌బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తయ్యింది. ఈసందర్భంగా తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్ మాట్లాడుతూ ఉన్నటువంటి డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేవలం 30మాత్రమేనని పేర్కొన్నారు. కానీ మొదట్లో 80దరఖాస్తులు రాగా అందులో 38మందిని నిరుపేదలను మాత్రమే ఎంపిక చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా 38మందిలో బుధవారం డ్రా పద్ధతి ద్వారా 30మందిని ఎంపిక చేయగా ఎస్సీలు 21మంది, ఏడుగురు బీసీలు, మైనార్టీలు ఇద్దరిని ఎంపిక చేశామన్నారు. ఈ ఎంపిక పద్ధతి పారదర్శకంగా చేయడం జరిగిందని, మిగిలిన 8మందికి ఓపెన్‌ప్లాట్లలో అవకాశం కల్పిస్తామని తహసీల్దార్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సీఐ అల్లె రాఘవేందర్, సర్పంచ్ గోవిందు ఆనందం, ఉపసర్పంచ్ ముక్కెర రవి, వార్డుసభ్యుడు జోగు లింగస్వామి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్‌రెడ్డి, ఆర్‌ఐలు రవీందర్, అర్జున్, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కర్ణాటక ఎన్నికల ప్రచారంలో సింగపురం ఇందిర



**స్టేషన్‌ఘన్‌పూర్, మే3 ప్రభాతవార్త :**
కర్నాటక రాష్ట్రంలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల ప్రచారంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర పాల్గొన్నారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను అక్కడి ప్రజలకు వివరించారు. అనంతరం బెంగుళూరులో కర్ణాటక పీసీసీ అద్యక్షులు డీకె.శివకుమార్, వర్కింగ్‌ప్రెసిడెంట్ మహేష్‌కుమార్ బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇందిర పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**రఘునాథపల్లి, మే3 ప్రభాతవార్త :**
ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని ఖిలాషాపురం గ్రామానికి చెందిన శాగ శ్రీనివాస్ (32) తాపీమేస్త్రీగా పనిచేస్తు కుటుంబాన్ని పోషించుకుంటు జీవనం కొనసాగిస్తున్నాడు. ఐతే గత కొంత కాలంగా కుటుంబ భారం పెరిగి అతను ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడని స్థానికులు తెలిపారు. ఈ క్రమంలో అతను ఆర్థిక ఇబ్బందులు భరించలేక మంగళవారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో ప్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడికి భార్య దేవేంద్ర, ఇద్దరు కుమారులు ఉన్నారు.

## అనుమానస్పద వ్యక్తులు అగుపిస్తే సమాచారం ఇవ్వాలి..

**-వన్యప్రాణులను వేటాడితే చర్యలు తప్పవు**
**-అడవి ముత్తారం ఎస్ఐ సుధాకర్ దాసరి**
**-కనుకునూర్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం**



**మహముత్తారం, మే 3, ప్రభాతవార్త**
మండలంలోని దండేపల్లి-సింగారం గ్రామంలో అడవి ముత్తారం ఎస్ఐ సుధాకర్ దాసరి ఆధ్వర్యంలో స్పెషల్ పార్టీ బృందంతో కార్డెన్‌సర్చ్ నిర్వహించారు. గ్రామంలో ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు సంచరించినట్లయితే వారి వివరాలను పోలీసులకు తెలియజేయాలని అన్నారు. ఎవరూ కూడా మావోయిస్టులకు సహకరించ కూడదని, సహకరించిన యెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. అడవిలో వన్యప్రాణులను వేటాడడం, ఉచ్చులు పెటట్డం, విద్యుత్ తీగలు పెట్టడం వంటి చేయకూడదని అలా చేసినట్లయితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించారు. గుడుంబా పెట్టినా, అమ్మినా కానీ వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని అన్నారు. ప్రజలు, యువత గుడుంబా, గుట్కా, గేమింగ్, గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. అంతేగాకుండా వేసవికాలం వచ్చిన నేపథ్యంలో ప్రజలు వ్యవసాయ పనులు ఎండ కాకముందే ముగించుకోవాలని, చాలినంత నీరు తాగాలని, వడదెబ్బకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎస్ఐ సుధాకర్‌తో పాటు స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

# వృద్ధులను హింసిస్తే ఎంతటి వారికైనా శిక్ష తప్పదు

**మహముత్తారం, మే 3, ప్రభాతవార్త**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశాల మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వయోవృద్ధుల సంక్షేమ చట్టం 2007పై బుధవారం మహముత్తారం మండలకేంద్రంలో యంపిడిఓ పెద్ది ఆంజనేయులు ఆధ్వర్యంలో ఎంపిపి రత్నం సుబద్ర అధ్యక్షతన మండల స్థాయి అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మండల ప్రజాప్రతినిధులకు, అధికారులకు వయో వృద్ధుల సంక్షేమ చట్టంపై సఖి సెంటర్ సిఏ గాయత్రి పూర్తి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ గ్రామస్థాయిలో అవగాహన కల్పించి మండలంలో ఏవృద్ధులు కూడా హింసకు గురికాకుండా చూసుకోవాలని కోరారు. ఈసందర్భంగా వారు



మాట్లాడుతూ..కన్న తల్లిదండ్రులను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను తమ పిల్లలతో సమానంగా చూసుకోవాలని, జన్మనిచ్చి ప్రయోజకులను చేసిన తల్లిదండ్రులను కడవరకు క్షోభకు గురి చేయకుండా సంతోష పెట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ శారధచ ఎంపిటీసీ శ్రీపతి సురేష్, పిఏసిఎస్ ఛైర్మన్ సోమ శాంత కుమార్, పోలారం సర్పంచ్ వేల్పుల సరిత, కనుకునూరు సర్పంచ్ లక్ష్మీతో పాటు సఖి కేసు వర్కర్ మాధవి, తాసీల్దార్ మొగిలి శ్రీనివాస్, యంపిఓ శ్రీనివాస్ రావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మమత, భాగ్యలక్ష్మీ, ఏపిఎం రామకృష్ణ, అంగన్‌వాడీ టీచర్లు హాజరయ్యారు.

# కార్మిక శాఖ సియస్‌సి ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు

### -ముఖ్య అతిధిగా పాల్గొన్న కౌన్సిలర్ పూలమ్మ-పోచయ్య

**భూపాలపల్లి రూరల్, మే 3, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ ఆధ్వర్యంలో మే డే కార్మిక దినం సందర్భంగా మూడు రోజుల ప్రత్యేక మెగా క్యాంప్ వైద్య శిభిరం జంగేడు 14వార్డులోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. వైద్య శిభిరం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా 14వ వార్డు కౌన్సిలర్ దార పూలమ్మ-పోచయ్య, కో-ఆప్షన్ మెంబర్ దొంగల ఐలయ్య హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. కార్మిక శాఖ నిర్వహిస్తున్న ఈఅవకాశాన్ని తెలంగాణ భవన నిర్మాణ సంస్థ, ఇతర నిర్మాణ సంస్థ కార్డు కలిగియున్న లబ్దిదారులకు ఈశిభిరంలో అన్ని రకాలైన వైద్య పరీక్షలు చేస్తున్నారని, కార్మికులు స్వచ్చంధంగా చేయించుకోవాలని, రోగం యొక్క పరిస్థితిని ముందుగా అంచనా వేసి దీర్ఘకాలిక రోగాలను అదుపులో ఉంచుకోవచ్చని తెలిపారు. వైద్య శిభిరం ఏర్పాటు ఉద్దేశ్యాన్ని జిల్లా కో-ఆర్డినేటర్ ఇల్లందుల రవి తేజ మాట్లాడుతూ క్యాంపులో 53రకాల రక్త పరీక్షలతో పాటు గుండె ఊపిరితిత్తులు చెవుడు బిపి షుగర్ పరీక్షలు నిర్వహించి అనుభవజ్ఞులైన వైద్యులచే పరీక్షలు నిర్వహించి రోగ నివారణకు కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో డా.షరీఫ్, క్యాంప్ కో-ఆర్డినేటర్ బీరెల్లి శశిధర్, టెక్నిషియన్స్ సురేష్, సందీప్, మైథిలి, రోజారాణి, రేణుక, రాజేష్, సాయి, లేబర్ కార్డు లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

**కాటారం, మే 3, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మీ ఫథకం ద్వారా మంజూరైన చెక్కుల ను బుధవారం మహదేవపూర్ ఎంపిపి రాణిబాయి-రామారావు పంపిణీ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో ఇటీవల వివాహలు చేసుకున్న ఆడపిల్లల తల్లిదండ్రులకు ప్రభుత్వం తరపున 29మంది లబ్దిదారులకు ఒక్కొక్కరికి రూ.1లక్ష116ల చెక్కును పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో పేదింటి ఆడబిడ్డలకు ముఖ్యమంత్రి కేసిఆర్ మేనమామలా పెండ్లి చేసుకున్న ఆడబిడ్డలకు ఆర్థిక సహాయం అందజేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గుడాల అరుణ-శ్రీనివాస్, ఎంపిటీసీ మంచినీళ్ల దుర్గయ్య, తహాశీల్దార్ పాలకుర్తి మాధవి, నాయబ్ తాసీల్దార్ కృష్ణ, లబ్దిదారులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకల్లో పాల్గొన్న జక్కు రాకేష్

**కాటారం, మే 3, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు గణపతి అన్న కూతురు అఖిల-వినోద్‌ల వివాహ వేడుకల్లో బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదింపజేశారు. ఈసందర్భంగా నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు కాటారం మండల బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

### -మహదేవపూర్ ప్యాక్స్ ఛైర్మన్ తిరుపతి రెడ్డి

**కాటారం, మే 3, ప్రభాతవార్త**



రైతులు పండించిన చివరి ధాన్యపు గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని మహదేవపూర్ పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి అన్నారు. బుధవారం మహదేవపూర్ మండలకేంద్రంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి వరి ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఛైర్మన్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ..రైతులు అధైర్యపడొద్దని, రైతులకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందని, కొనుగోలు విషయంలో ఏదైనా సమస్యలుంటే జడ్పీ ఛైర్మన్‌ల దృష్టికి తీసుకెళ్లి ప్రతి ధాన్యపు గింజను కొనడం జరుగుతుందని తెలిపారు. వారివెంట సోసైటీ సిఈఓ కుమ్మరి రాజబాపు, రైతులు ఉన్నారు.

## కార్యదర్శులన పర్మినెంట్ చేయాలి

**భూపాలపల్లి, మే03, ప్రభాతవార్త**

పంచాయతీ కార్యదర్శులను వెంటనే పర్మినెంట్ చేయాలని డీటీఎఫ్ జిల్లా అద్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి రమణారెడ్డి, తిరుపతి బుధవారం విడుదల చేసిన ప్రకటనలో డిమాండ్ చేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొభేషనరి కాలం పూర్తి అయినందున వారికి వెంటనే రెగ్యూలర్ చేయాలని, ప్రభుత్వ ఖాతాలో నుండి గౌరవ వేతనం ఇవ్వాలని, జూనియర్ పంచాయతి కార్యదర్శులు, ఔట్ సోర్సింగ్ కార్యదర్శులను తక్షణమే రెగ్యూలర్ చేయాలన్నారు. విధి నిర్వహణలో మరణించిన వారి కుటుంబాల్లో ఒకరికి కారుణ్య నియామకాలు చేపట్టాలని సూచించారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**ఏటూర్‌నాగారం, మే 3, ప్రభాతవార్త:**

మండల కేంద్రానికి చెందిన పర్వతాల రమాదేవి అనారోగ్యానికి గురై వైద్య ఖర్చుల నిమిత్తం సిఎం సహాయనిధి పథకానికి దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఇట్టి విషయాన్ని ములుగు ఎమ్మెల్యే సీతక్క దృష్టికి తీసుకెళ్లగా ఆమె ప్రత్యేక చొరవ తీసుకొని రూ.60 వేలు మంజూరు చేయించారు. ఇట్టి చెక్కును బాధిత కుటుంబానికి బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట మట రఘు కాంగ్రెస్ నాయకులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న యల్లయ్య, అధికార ప్రతినిధి, ముక్కెర లాలయ్య, వర్కింగ్ టౌన్ అధ్యక్షులు సరికొప్పుల శ్రీనివాస్, జిల్లాయూత్ ప్రధాన కార్యదర్శి ఎండి. గౌష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కర్నె సత్యం, మాజి టౌన్ అధ్యక్షులు ఆళ్లపల్లి నరేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## విద్యా, వైద్య ఉపాధి హక్కుల సాధనకై ఉద్యమిద్దాం



**భూపాలపల్లి, మే03, ప్రభాతవార్త**

విద్యా, వైద్య ఉపాధి హక్కుల సాధనకై ఉద్యమించాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల శ్రీకాంత్ అన్నారు. పట్టణంలోని రావినారాయణరెడ్డి భవన్‌లో అఖిల భారత యువజన సమాఖ్య ఆవిర్భావ దినోత్సవాలను పురస్కరించుకొని జండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ విద్య, వైద్య, ఉపాధి మతోన్మాదానికి కాషాయ భావజాలానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని యువతకు పిలుపు ఇచ్చారు. అంతేకాకుండా భగత్‌సింగ్ జాతీయ ఉపాది హామీ చట్టంను రూపోందించాలని, ప్రవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించి రెండవసారి అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను విస్మరించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయలేదని, నిరుద్యోగులకు భృతి కింద రూ. 3016లను చెల్లించాలని డిమాండ్ చేశారు. యువకులు తమ హక్కుల సాధన కోసం ఏఐవైఎఫ్ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోత్కు ప్రవీణ్, నేరేళ్ల ప్రవీణ్, తిరుపతి, వెంకటేష్, ప్రేమ్‌కుమార్, రమేష్, రాజశేఖర్, నవీన్ తదితరులు పాల్గోన్నారు.

## తల్లిదండ్రులను పోషించలేని వారి ఆస్తులు జప్తి

### -సిడిపిఓ అవంతి

**చిట్యాల, మే 3, ప్రభాతవార్త**



వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను కంటికి రెప్పలా కాపాడుకోవాలని, పోషించలేని కొడుకులకు వారసత్వంగా వచ్చిన ఆస్తులను జప్తి చేయడం జరుగుతుందని సిడిపిఓ అవంతి అన్నారు. వయోవృద్ధుల ఆహర, ఆరోగ్యం, వ్యక్తిగత విషయాలపై మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి అధ్యక్షతన చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సదస్సును నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 60ఏండ్ల పైబడిన వయోవృద్ధుల యోగక్షేమాలు కుమారులు చూడాలని సూచించారు. ఎలాంటి ఆస్థిపాస్తులు, వారసత్వం లేనివారి యోగక్షేమాలు చూడడం జరుగుతుందని చెప్పారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం ఉన్న చట్టాలపై అవగాహన కల్పించారు. సమావేశంలో ఎంపిడిఓ రామయ్య, నాయబ్ తాసీల్దార్ వేణు తేజ, ఎంపిఓ రామకృష్ణ, ఏపిఎం మంజుల, ఎస్ఐ శాఖన్, సూపర్‌వైజర్ జయప్రద, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 58, 59 భూక్రమబద్దీకరణకు మరో నెల అవకాశం

**భూపాలపల్లి, మే03, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జీవో నెంబర్ 58, 59 నెంబర్ కింద భూక్రమబద్దీకరణకు మరో నెల అవకాశం పెంచటం జరిగిందని కలెక్టర్ భవేశ్‌మిశ్రా తెలిపారు. ఇండ్ల స్థలాల క్రమబద్దీకరణ కోసం మీ సేవ కేంద్రాల నుండి మే 2 నుండి 31 వరకు ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. భూ క్రమబద్దీకరణ కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించటం జరుగుతుందని, వ్యవసాయ భూముల నోటరీ సమస్యలను కూడా త్వరలో ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా పరిష్కరిస్తామని ఆ ప్రకటనలో తెలిపారు.

## కొనసాగుతున్న జూనియర్ కార్యదర్శుల సమ్మె

మహబూబాబాద్ రూరల్, మే3, ప్రభాతవార్త



ప్రభుత్వం ప్రతి గ్రామపం చాయతీకి కార్యదర్శులను 2019లో నియామకాలు చేపట్టి ఆ సమయంలోనే మూడు సంవత్సరాలు పూర్తి అయిన తర్వాత పూర్తిస్థాయి ఉద్యోగులుగా కార్యదర్శులను నియమిస్తామని విధుల్లోకి తీసుకున్నారు. అయితే ప్రభుత్వం ఇచ్చిన హామి ప్రకారం నాలుగు సంవత్సరాలు పూర్తి అయినా ఇప్పటికీ పూర్తిస్థాయి ఉద్యోగులుగా గ్రామపంచాయతీ జూనియర్ కార్యదర్శులను నియమించకపోవడంతో సమ్మెబాట పట్టారు. దీనిలో భాగంగానే బుధవారం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ జూనియర్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

మరిపెడ, మే3, ప్రభాతవార్త



దీర్ఘకాలికంగా ఉన్న గ్రామపంచాయతీ సిబ్బంది, కారోబార్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కారోబార్ల సంఘం మండల అధ్యక్షుడు ఎస్కె జానిమియా కోరారు. బుధవారం మండలకేంద్రంలోని జిల్లా ఇంచార్జ్ డిపిఓ కె.ధన్‌సింగ్‌కు సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 30వేల మంది జి.పి సిబ్బంది చాలీచాలని వేతనాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మల్టీపర్పస్ వర్కర్స్ సిబ్బందితో కలసి కారోబార్‌లు పనిచేయాలని తీసుకొచ్చిన జీవో 51ని తక్షణమే ఉపసింహరించుకోవాలని కోరారు. సినియర్ సిబ్బందిని, కారోబార్‌లను అసిస్టెంట్ కార్యదర్శులుగా పోస్టింగ్‌లు ఇవ్వాలన్నారు. జిపి సిబ్బందికి రూ.15500, కారోబార్‌లకు 21500 కనీస వేతనంగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిపి సిబ్బంది ఏ.యాదగిరి, నరేష్, మహేష్, వేణుగోపాలచారి, వెంకన్న,యాకయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

## స్వశక్తితో అభివృద్ధి సాదించాలి



మరిపెడ, మే3, ప్రభాతవార్త

యువతి,యువకులు ఇతరులపై ఆధారపడకుండా స్వయంకృషితో అభివృద్ధి సాదించాలని ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, జెడ్పిటిసి తేజావత్ శారధరవీందర్‌లు అన్నారు. బుధవారం ఎంపిడివో కార్యాలయంలో మండలంలోని తానంచెర్ల గ్రామానికి చెందిన కొమ్ము జనార్ధన్‌కు ఎస్సి కార్పోరేషన్ ద్వారా మంజూరైన రూ.15000 చెక్కును లబ్ధిదారునికి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. యువకులు చెడుమార్గంవైపు వేళ్లకుండా సన్మార్గంలో వెళ్లాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కొరకు ఎదురుచూసి తమ అమూల్యమైన సమయాన్ని వృధా చేయకుండా సొంత వ్యాపారాలపై దృష్టిసారించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శేషాశయనం, సర్పంచ్‌లు భరత్‌కుమార్, సేవ్యానాయక్, హరి, మల్సూర్, రూప్ల, నారాయణ, శ్రీను, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధల నడుమ బొడ్రాయి పండుగ వేడుకలు

మహబూబాబాద్ రూరల్, మే3, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతంలో ప్రజలు గ్రామదేవతగా ఎంతో ఆరాధ్యదైవంగా భావించే బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని సంద్రళ్లగూడెం, పూరితండాలో భక్తిశ్రద్ధల నడుమ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ నెల 2న ఈ పండుగ వేడుకలు ప్రారంభం కాగా నేటి బొడ్రాయితోపాటు ఆంజనేయస్వామి, ముత్యాలమ్మతల్లి, పెద్దమ్మతల్లి, పోతరాజుల విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం ముగియనున్నాయి. దీంతో గ్రామప్రజలు భక్తిశ్రద్ధల నడుమ మూడు రోజుల పాటు పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. దీంతో గ్రామంలో ఏ ఇంటి చూసినా బందు మిత్రులు, కుటుంబ సభ్యులతో పండుగ వాతావరణం నెలకొంది.



## సమస్యలు పరిష్కరించకపోతే లావాదేవీలు బంద్ చేస్తాం




మహబూబాబాద్, మే3, ప్రభాతవార్త

తెలంగాణలో వివోఏల సమస్యలు పరిష్కరించకపోతే పొదుపుసంఘాల లావాదేవీలు బంద్‌చేస్తామని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. బుధవారం ఐకెపి వివోఏలు జిల్లాకమిటీ పిలుపుమేరకు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టి వంటావార్పు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో గత నెల 17వ తేదీ నుండి విదులను బహిష్కరించి వేలాదిమంది సమ్మె చేస్తుంటే వారి సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యదోరణిలో తెలంగాణ ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. ఇప్పటికైనా వివోఏలను చర్చలకు పిలిపించి డిమాండ్‌లు అమలు చేసి వారు విదుల్లో చేరేలా చూడాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరిని వివోలను సిసిలుగా పదోన్నతి కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కుందుల శోభారాణి, జిల్లా కన్వీనర్ చింత మౌనిక, వెలిశాల సుధాకర్, కృష్ణవేణి, శ్రీలతమురళి, ఉమా, రాధిక, సైదులు, సిఐటియు నాయకులు కుమ్మరికుంట్ల నాగన్న, ఇసంపెల్లి సైదులు, వాసం దుర్గారావు, తోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వేసవి శిక్షణ శిబిరం

మహబూబాబాద్, మే3, ప్రభాతవార్త

ఈ నెల 5 నుండి జూన్ 4వ తేదీ వరకు ఉచిత వేసవి శిక్షణ శిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి బుధవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. అందులో భాగంగా బాస్కెట్‌బాల్, వాలీబాల్, క్రికెట్, బ్యాట్మెంటన్, తైక్వాండో, అథ్లెటిక్స్ క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగలవారు బాస్కెట్‌బాల్ క్రీడ కొరకు జూనియర్ కాలేజి గ్రౌండ్‌నందు, మిగత క్రీడల కొరకు ఎన్‌టిఆర్ స్టేడియం నందు బి.అనిల్ వద్ద తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.


## కొనుగోలు కేంద్రాలలో రైతులను మోసం చేయెద్దు



మహబూబాబాద్ రూరల్, మే3, ప్రభాతవార్త

రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మోసాలు చేయకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయాలు జరుపాలని ఎంపిటిసి చింతల లలిత అన్నారు. బుధవారం మండలంలోని రెడ్యాల గ్రామంలో రాజేశ్వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ధాన్యాన్ని పూర్తిగా ఆరబెట్టి తాలు, మట్టిపెల్లలు లేకుండా తుర్పారబట్టి కొనుగోలు కేంద్రానికి తీసుకరావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపియం పి.తిలక్, ఎఈవో శ్రీనివాస్, సీసీ ధనుంజయ, ఉపసర్పంచ్ సోలం రత్నమ్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## బుద్ధుని జయంతిని వాడవాడలా నిర్వహించాలి

మహబూబాబాద్,నెహ్రూసెంటర్, మే3, ప్రభాతవార్త



ప్రపంచ మానవాళికి మార్గదర్శి అయిన గౌతమబుద్ధుని 2567వ జయంతిని వాడవాడలా జరుపుకోవాలని తెలంగాణ గిరిజన సామాజిక చైతన్యవేధిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. లింగ,వర్ణ వివక్ష లేని సమాజానికి పునాదులు వేసిన మహనీయుడు గౌతమబుద్ధుడని కొనియాడాడు. స్వేచ్ఛ,సమానత్వం, కరుణ, మైత్రి, ప్రేమ తన పంచశీల సుత్రాలు, అష్టాంగాల ద్వారా ప్రజలను అహింసమార్గంలో పయణించాలని బోధించిన మహాత్యాగమూర్తి బుద్ధుడని అన్నారు. సమాజ సంక్షేమం కోసం రాజబోగాలను, సంసార బంధాలను తెంచుకొని లక్ష్యం కోసం నిష్క్రమించిన యెదుడన్నారు. బుద్దని ధర్మబోధన ప్రపంచ మాన వాళికి మార్గదర్శ సుత్రాల అయ్యాయన్నారు. కులరహిత అసమానతలు లేని సమాజం కోసం కృషిచేసిన గోప్పదార్శనికుడైన గౌతమబుద్ధుని జయంతిని ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు.

## సమస్యల పరిష్కారానికి సంఘటితంగా ఉద్యమించాలి



మహబూబాబాద్, నెహ్రూసెంటర్, మే3, ప్రభాతవార్త

మహిళల సమస్యలు పరిష్కారం కావాలంటే మహిళలందరు సంఘటితంగా ఉద్యమించినప్పుడే సాధ్యమవుతుందని ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిండ్ల సాంబలక్ష్మి అన్నారు. బుధవారం సభ్యత్వ నమోదును ప్రారంభించారు. అన్నిరంగాలలో మహిళలు పనిచేస్తున్నప్పటికీ వివక్షతకు గురవుతున్నారన్నారు. పెట్టుబడిదారి వర్గాల ప్రభావంతో మహిళలను మార్కెట్ వస్తువులుగా చూస్తున్నారన్నారు. మద్యం ఏరులై పారుతందని, మద్యం మత్తులు పసిపిల్లలు, మహిళలపై హింసలు పెరిగిపోయాయని వీటిని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. రాజకీయ పార్టీలు మహిళలను కేవలం ఓటుబ్యాంకుగానే చూస్తున్నాయని, చట్టసభల్లో మహిళా బిల్లుకై సంవత్సరాల తరబడి ఉద్యమాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు పట్టనట్లు వ్యవహరిస్తున్నామని విమర్శించారు. మహిళల బిల్లును వెంటనే ఆమోదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా వర్కింగ్ ప్రిసిడెంట్ ఎండి.ఫాతిమా, పట్టణ అధ్యక్షురాలు ఎండి అలీమ, తుమ్మనపల్లి లక్ష్మి, ఉమ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్‌స్కూల్‌కు ఎంపికైన విద్యార్థులు



మహబూబాబాద్, మే3, ప్రభాతవార్త

హైద్రాబాద్ పబ్లిక్‌స్కూల్, రామంతపుర్,బేగంపేట్ నందు 2023-24సంవత్సరానికి గతంలో ధరఖాస్తు చేసుకున్న 1వ తరగతి విద్యార్థులను బుధవారం ఎంపిక చేశారు. లాటరి పద్దతిని ఆరుగురిని ఎంపిక చేశారు. ఎంపిక కాబడివారిలో గూడూరు మండలానికి చెందిన దారం యువన్‌సాయి, కొత్తగూడ మండలానికి చెందిన ఇరప హేమంత్, గూడూరుకు చెందిన దారావత్ వీర్ ఆయుష్మాన్‌నాయక్, కురవి మండలానికి చెందిన గుగులోతు చేర్వి, మరిపెడ మండలానికి చెందిన గుగులోతు కిన్నెరా, బనోత్ ఉద్వితలు ఉన్నారు.

## ఉపాధి కూలీలను పెంచేందుకు చర్యలు చేపట్టాలి..

**-యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్**

కాటారం, మే 3, (ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాల్లో ఉపాధి కూలీల సంఖ్య పెంచేందుకు చర్యలు చేపడుతున్నట్లు కాటారం యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ తెలిపారు. ఈమేరకు మండలంలోని ఇబ్రహీంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలను పెంచడం కోసం అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. యాక్టివ్‌లో ఉన్న(364) గ్రామీణ ఉపాధి హామీ కార్డుదారులంతా 100శాతం ఉపాధి పని కొరకు హాజరు కావాల్సిందిగా అదేవిధంగా రోజువారి ఉపాధి హామీ కూలీ వేతనం రూ.272గా ఉందని కావున ఉపాధి కూలీలు సద్వినియోగం చేసుకోవాలని యంపిడిఓ కోరారు. ఈకార్యక్రమంలో ఇబ్రహీంపల్లి సర్పంచ్ దబ్బెట సరోజన-రాజేష్, ఏపిఓ నేరెడ వెంకన్న, పంచాయతీ కార్యదర్శి జిల్లెల్ల శేఖర్, టిఏ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఓపిఎస్ జేపిఎస్‌లను రెగ్యూలరైజ్ చేయాలి

**-ప్రొబేషనరీ కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణలోకి తీసుకోవాలి**

**-పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు మద్దతు తెలిపిన సునీల్ రెడ్డి**

కాటారం, మే 3, (ప్రభాతవార్త




కాటారం మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో కొనసాగిస్తున్న జూనియర్, ఓపిఎస్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు బుధవారం బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి మద్దతు ప్రకటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ఓపిఎస్, జెపిఎస్‌లను కన్వర్ట్ చేసి రెగ్యులర్ చేయాలని సునీల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రొబేషనరీ కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించాలన్నారు. పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులకు బిజెపి ఎల్లవేళలా అండగా ఉంటూ తమ మద్దతు ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన మాట మేరకు పంచాయతీ కార్యదర్శుల న్యాయవరమైన డిమాండ్‌లను పరిష్కరించాలన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి, చింతకాని ఎంపిటీసీ ఉడుముల విజయ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూసాల రాజేంద్ర ప్రసాద్, యువజన నాయకులు బొడ్డు శివ కుమార్, జేపిఎస్, ఓపిఎస్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరం

రామగిరి - (ప్రభాతవార్త

పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరంలాంటిదని రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పివిరావు,ఎంపిటిసి ధర్ముల రాజసంపత్ అన్నారు. బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామానికి చెందిన కెక్కర్ల రాములుకు మంజూరైన రూ.24వేల చెక్కును వారు అందించారు. జడ్పీచైర్మన్ పుట్ట మధు ద్వారా ఈ చెక్కు మంజూరైనదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షుడు ప్రశాంత్, ప్రధానకార్యదర్శి నందవేన కుమార్, కృష్ణ, జక్కుల ఆశాలు, బోగె సతీష్ పాల్గొన్నారు.

## తెలంగాణ భరోసా సభకు లక్షలాదిగా తరలి రావాలి

**-బిఎస్‌పి నియోజకవర్గ ఇంచార్జ్ కందుగుల రాజన్న**

**-తెలంగాణ భరోసా సభ గోడ ప్రతుల ఆవిష్కరణ**

కాటారం, మే 3, (ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలో బిఎస్‌పి పార్టీ ఆధ్వర్యంలో బుధవారం బిఎస్‌పి మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు ఆధ్వర్యంలో ఈనెల 7న హైదరాబాదులోని సరూర్‌నగర్‌లో తలపెట్టిన తెలంగాణ భరోసా సభ వాల్ పోస్టర్‌ను బిఎస్‌పి మంథని నియోజకవర్గ ఇంచార్జ్ కందుగుల రాజన్న బిఎస్‌పి నాయకులతో కలిసి ఆవిష్కరింపజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ..హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ భరోస సభకు మేధావులు, విద్యార్థులు, బిఎస్‌పి కార్యకర్తలు అభిమానులు లక్షలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బిఎస్‌పి కాటారం మండల ప్రధాన కార్యదర్శి యండి మౌలానా, సెక్టార్ అధ్యక్షులు కోడిపెల్లి సంధాన్, కార్యకర్తలు బొడ్డు సాగర్, మెట్టు పురుషోత్తం, ప్రభానందం తదితరులు పాల్గొన్నారు.

## బాబోయ్ మోటర్ల దొంగలు..!

**-సుద్దాలలో మోటర్లు ఎత్తుకెళ్లిన గుర్తుతెలియని వ్యక్తులు**

**-భయాందోళనకు గురవుతున్న రైతులు**

**-దొంగలను పట్టుకోని పోలీసులు**

కోనరావుపేట,(ప్రభాతవార్త

నెల రోజుల క్రితం నాలుగు వ్యవసాయ బావుల మోటర్లు ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని వ్యక్తులు, తిరిగి రెండు రోజుల క్రితం తిరిగి రెండు మోటర్లను ఎత్తుకెళ్లడంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. మోటర్ల దొంగలు ఎక్కువ అవుతుండగా, వారిని పట్టుకోవడంల పోలీసులు నిర్లక్ష్యం వహించడంతో వారి ఆగడాలు ఎక్కువ అవుతున్నాయి. గ్రామ శివారులో వ్యవసాయ బావులు ఉండడంతో మోటర్లను ఎత్తుకెళ్లెందుకు దొంగల పని ఎలాంటి అవంతరాలు జరుగకుండా సాఫీ సాగుతున్నాయి. కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో మంగళవారం కచ్చకాయల దేవయ్యకు చెందిన కరెంట్ మోటర్ ఎత్తుకెళ్లారు. అదేగ్రామానికి చెందిన కుంటెల్లి ఎల్లయ్యకు చెందిన కరెంట్ మోటర్‌ను సైతం గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. సుమారు ఈ ఘటనలో రూ.20 వేల వరకు విలువ ఉంటుందని రైతులు తెలిపారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. గతంలో కూడా ఇదే గ్రామంలో నాలుగు కరెంట్ మోటర్లు ఎత్తుకెళ్లిన ఇప్పటి వరకు పట్టించుకోలేదు. ఇప్పటికైనా పోలీస్‌లు కరెంట్ మోటర్ల దొంగలను పట్టుకోవాలని రైతులు కోరుతున్నారు.

## కేసీఆర్, కేటీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం

**- గీత కార్మికుల భీమా అమలుపై హర్షం వ్యక్తం చేసిన గౌడ కులస్తులు**

తంగళపల్లి, (ప్రభాతవార్త :

రాష్ట్రంలో రైతుభీమా అమలు చేస్తున్న నేపథ్యంలో అదే తరహాలో కల్లుగీత కార్మికుల కోసం 'గీత కార్మికుల భీమా'ను అమలు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు, గౌడ సంఘం అధ్యక్షుడు నల్లగొండ ప్రవీణ్‌గౌడ్ ఆధ్వర్యంలో తంగళపల్లి మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ప్రమాదవశాత్తూ కల్లు గీస్తూ ప్రాణాలు కోల్పోయిన గీత కార్మికుని కుటుంబానికి ఐదు లక్షల భీమా నేరుగా వారి ఖాతాలో జమ అయ్యేలా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ పథకం గౌడ కుటుంబానికి పెద్ద భరోసాను కల్పిస్తుందని పేర్కొన్నారు. కల్లు గీస్తూ ప్రమాదంలో గీత కార్మికులు చనిపోతున్నారని ముఖ్యమంత్రి కేసీఆర్ గీత కార్మిక భీమాను అందిస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుర్ర భూమయ్య, నల్లగొండ పర్శరాం, నల్లగొండ బుచ్చయ్య, భూమయ్య, శేఖర్, మల్లయ్య, మెరుపుల మల్లయ్య, ఆర్కుటి మహేష్, నాగుసని శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు కేసీఆర్

నెల్లికుదురు, మే 3, (ప్రభాతవార్త

కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయడంతో మా జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడుగా ముఖ్యమంత్రి కేసిఆర్ అని వెల్కూచి చంద్రప్రకాష్, పులి ప్రసాద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.....గత ఎన్నో సంవత్సరాలుగా కాంట్రాక్టు లెక్చరర్లుగా విధులు నిర్వహించామని, ఉద్యోగ భద్రత లేదనే భావన మనస్సులో మెదిలేదన్నారు. కానీ ముఖ్యమంత్రి కేసిఆర్ కొత్త అసెంబ్లీ భవనం ప్రారంభం సందర్భంగా తొలి సంతకం కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసినందకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

## తడిసిన ధాన్యంను ప్రభుత్వం కొనుగోలు చేయాలి

నెల్లికుదురు, మే 3, (ప్రభాతవార్త



ఇటీవల కురిసిన అకాల వర్షాలకు వరిధాన్య రాశులు తడిసినందున తడిసిన, రంగు మారిన వరిధాన్యం ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ఏఐకెఎంఎస్ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయిలు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంతోపాటు మండలంలోని రామన్నగూడెం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఐకెఎంఎస్ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...కొనుగోలు కేంద్రానికి దాన్యం తీసుకొచ్చిన రైతులకు వెంటనే తార్పలిన్లు సరఫరా చేయాలన్నారు. వెంటవెంటనే కాంటాలు పెట్టి మిల్లులకు తరలించి రైతులకు నష్టం రాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ తొర్రూరు డివిజన్ అధ్యక్షులు ఊడుగుల లింగన్న,ఆశోద యాకుబు, నాగన్న, హనుమనాయక్, వెంకన్న, శ్రీను, సోమిరెడ్డి, బీమ్లా, బాలు, నారాయణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి సెంటర్లను సందర్శించిన మాజీ ఎంపీ వివేక్

సుల్తానాబాద్, (ప్రభాతవార్త.



సుల్తానాబాద్ మండలంలోని కనుకుల, రామునిపల్లి గ్రామాలలోని ఐకెపి సెంటర్లలో ఇటీవల అకాల వర్షాల కారణంగా తడిసి మొలకెత్తిన వరి ధాన్యాన్ని మాజీ ఎంపీ, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు గడ్డం వివేక్ వెంకటస్వామి పరిశీలించి, రైతు బాధలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, రాష్ట్రంలో సల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయకపోవడం వల్లనే రైతులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. సరైన సమయంలో పంటల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం అలసత్వం చూపిందని, పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు 20వేల రూపాయల పరిహారం చెల్లించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో జాప్యం చేయకుండా, ప్రభుత్వం వెంటనే మిల్లర్లకు ఆదేశాలు ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు మీస అర్జున్ రావు, గొట్టెముక్కల సురేష్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ గడ్డం మహిపాల్ రెడ్డి, కొమ్మిడి వెంకట్ రాంరెడ్డి, ఆదికేశవ రావు, సొదారి మహేందర్, గాండ్ల శంకర్, దామోదర్ రెడ్డి, ముద్దసాని రాములు, నర్సింగోజు రమేష్, ఆకాడవు రమేష్, వీరయ్య, ఆకుల లక్ష్మణ్, ఇగురం రామస్వామి, సమ్మిరెడ్డి, అప్పని సురేష్, కుమార్ తదితరులున్నారు

# విద్యుత్‌ను ఆదా చేస్తూ జాగ్రత్తలు పాటించాలి

**గూడూరు, మే 3, ప్రభాతవార్త**

విద్యుత్తును ఆదా చేయడంతో పాటు విద్యుత్ ప్రమాదాలకు గురి కాకుండా తగిన జాగ్రత్తలు పాటించే దిశగా వినియోగదారులు అవగాహన పెంచుకోవాలని టిఎస్ఎన్ పిడిసిఎస్ మహబూబా బాద్ డిఇ పి.విజయ్ కోరారు. విద్యుత్ భద్రత, పొదుపు వారోత్స వాలలో భాగంగా బుధవారం గూడూరులో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విదు య్త్ వినియోగంలో పొదుపు యొక్క ఆవశ య్కతను వివరించారు. విద్యు త్తును విచ్చల విడిగా వినియోగిం చకుండా అవసరం మేరకే వాడు కోవాలని, ఎలక్ట్రానిక్ వస్తువులతో పని లేని సమయంలో విద్యుత్ వినియోగాన్ని నిలిపివేయాలని సూచించారు. పొదుపు పరికరాలను ఉపయోగించాలని, వెలుతురు కొరకు విద్యుత్‌ను ఆదా చేసే ఎల్ఇడి బల్బులను ఉపయోగించే ప్రయత్నం చేయాలన్నారు. ఇళ్లల్లో విద్యుద్ధీకరణకు సంబంధించి నాణ్యమైన పరికరాలను, వైర్లను మాత్రమే వాడి ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. గృహ, వ్యవసాయ, పరిశ్రమల విదు య్త్ వినియోగదారు లందరు తప్పనిసరిగా విదు య్త్ పొదుపు, భద్రతా సూత్రాలను పాటించాలని కోరారు. వ్యవసాయ పంపుసెట్లకు సంబంధించి సాంకేతిక లోపాలు తలెత్తినప్పుడు రైతులు తమ స్వంత



నిర్ణయంతో మోటార్లను, ట్రాన్స ఫార్లను తాకవద్దని, అనధికారికంగా ఫ్యూజులు వేయకూడదని అన్నారు. ఇనుప కంచెలపై నుండి వేసిన విదు య్త్ సర్వీస్ వైర్లను తొలిగించాలన్నారు. అదేవిధంగా మోటార్లకు ఆటో స్టార్టర్లను తొలిగించి కెపాసిటర్లు బిగించుకోవాలన్నారు. విద్యుత్ సిబ్బంది కూడా నిరంతరం అప్రమత్తంగా ఉంటూ లైన్లలో విద్యుత్ ప్రమాద కారకాలను గుర్తించి వాటిని వెంటనే సరిచేసే చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా విదు య్త్ పొదుపు, భద్రతా వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించి వినియోగదారులు, సిబ్బందితో ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం సభా స్థలం నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఎడిఇ కవిత, ఎఇలు ప్రణీత్‌కుమార్, అమ్ములు, విద్యుత్

# ధాన్యం తడవకుండా జాగ్రత్త పడాలి



**గూడూరు, మే 3, ప్రభాతవార్త**

కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్న ధాన్యాన్ని వర్షం కురిస్తే తడవకుండా ఉండే విధంగా రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని మహబూబాబాద్ ఆర్డీఓ కొమురయ్య కోరారు. గూడూరు, అయోధ్యాపురం గ్రామాల్లో పిఎసిఎస్, ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేం ద్రాలను ఆర్డీఓ బుధవారం సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. కంటా కోసం కుప ్పలు పోసి ఉన్న ధాన్యం యొక్క తేమశాతాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యం నిర్ధేశిత తేమశాతానికి చేరుకోగానే వెంటనే కాంటాలు పెట్టి రవాణా చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో నిర్వహిస్తున్న రికార్డులను తనిఖీ చేసి పలు సూచనలు జారీ చేసారు. అనంతరం తహసిల్ కార్యాలయంలో బిఎల్ఓలతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో బిఎల్ఓ ఆప్‌ల గురించి వివరించారు. ఆర్డీఓ వెంట తహసిల్దార్ అశోక్‌కుమార్ ఉన్నారు.

## లక్ష్మిపురం గ్రామంలో గోదానం

**దుగ్గొండి, మే 3, ప్రభాతవార్త**



మండలంలోని లక్ష్మిపురంగ్రామంలో గురువారం పశుపతినాథ్ శివాలయం ప్రతిష్టాపన నిర్వహించారు. గ్రామంలో ప్రజలు సు:ఖసంతోషాలతో ఉండాలని పిల్లా పాపలు చల్లంగా ఉండాలని పూజలు నిర్వహించారు. అనంతరం గోదానం, వస్త్రదానం చేశారు. మహిళలు వాయినాలు ఇచ్చుకున్నారు. వేదపండితులతో ఘనంగా పూజలు నిర్వహించారు. శివాలయానికి గోదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దంపతులు పాండవుల సురేందర్ కవిత, లడె సాంబయ్య, పోరాండ్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సూరిపల్లిలో వేసవి వాలిబాల్ శిక్షణ శిబిరం

నెక్కొండ, మే 3, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ వారి అనుమతితో నెక్కొండ మండలంలోని సూరిపల్లి గ్రామంలోని హైస్కూల్లో నేటి నుండి వేసవి వాలిబాల్ శిక్షణ ప్రారంభం అవుతుందని సూరిపల్లి పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్, వరంగల్ జిల్లా ఏఎంవో తెలిపారు. 4వ తేది గురువారం సాయంత్రం నాలుగు గంటలకు జిల్లా క్రీడాపాధికార సంస్థ అధికారులు, ప్రజా ప్రతినిధులు క్రీడా సంఘాల బాధ్యుల చేతుల మీదుగా వాలిబాల్ శిక్షణ ప్రారంభమవుతుందని సూరిపల్లి పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయులు కోట రాంబాబు తెలిపారు. క్యాంపులో పాల్గొనాలనుకునే వారు వాలిబాల్ క్రీడాకారులు మధ్యాహ్నం మూడు గంటలకు సూరిపల్లి హస్కూల్లో రిపోర్ట్ చేయాలని పూర్తి సమాచారం కొరకు 9866639658 సెల్ నెంబర్‌ను సంప్రదించాలని క్యాంప్ ఇంచార్జి కోచ్ కోట రాంబాబు తెలిపారు.

## బిఎస్‌పితో బహుజనులకు బరోసా : శ్రీనివాస్

**చెన్నారావుపేట, మే 3, ప్రభాతవార్త**



సమాజంలో అధికంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలైన బహుజనులకు రాజ్యాంగ ఫలాలు అందాలంటే బిఎస్‌పి పార్టీ అధికారంలోకి రావాలని బిఎస్‌పి పార్టీ నర్సంపేట నియోజకవర్గ అద్యక్షుడు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. మే 7 ఆదివారం హైదరాబాద్‌లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో బీఎస్పి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ భరోసా సభకు పార్టీ జాతీయ అధ్యక్షురాలు బెహన్‌జి కుమారి మాయవతి ముఖ్య అతిథిగా రాభోతున్నారని, ఇట్టి సభకు సంబందించి గోడ పత్రికలను చెన్నారావుపేట మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో బుదవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణలో ఇబ్బందులు పడుతున్న ప్రజల కోసం డా.ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ రాజకీయాల్లోకి వచ్చి పేద ప్రజల పార్టీ అయిన బిఎస్‌పి పక్షాన మాయావతి నాయకత్వంలో పోరాటం చేస్తున్నారని అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించే సభకు నియోజకవర్గం నుండి అత్యధికంగా బహుజన కుటుంబాలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. బహుజన కుటుంబాలకు చెందిన వారు ప్రతి ఇంటికి ఒక్కరు భరోసా సభకు తరలివచ్చి అగ్రకులాల పార్టీ నాయకుల వెనులో వనుకు పుట్టించే విధంగా బహుజనుల సత్తాను చాటి సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి బుర్రి సాగర్, నియోజకవర్గ ఉపాధనక్షులు ఒంటరి రాములు, మండల నాయకులు జాటోతు శేఖర్‌నాయక్, మంచాల వెంకటేశ్వర్లు, సందీప్, గణేష్, కోటేష్, అనిల్, కుమార్, స్వర్ణలత, కోమల, మరియమ్మ, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్‌లో చద్దిమూట ప్రారంభం

**కేసముద్రం, మే 3, ప్రభాతవార్త**



కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం చద్దిమూట కార్యక్రమాన్ని చైర్మన్ నీలం సుహాసినిదుర్గేష్ ప్రారంభించారు. దూర ప్రాంతాల నుండి వచ్చే రైతులకు చవక ధరకే ఆహారం అందించే విధంగా మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ఈ కార్యక్రమాన్ని మార్కెట్‌లో ప్రారంభించారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులు ఇబ్బంది పడకూడదనే ఆలోచనతోనే సద్దిమూట అమలు చేస్తున్నట్లు తెలిపారు. మార్కెట్‌కు సరుకులు తెచ్చే రైతులకు ఏవైనా ఆరోగ్య సమస్యలు ఏర్పడితే అత్యవసరంగా వారికి వైద్య సేవలను అందించే ఏర్పాటు కూడా చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు జాటోతు హరీష్, కూన భద్రాద్రి, శ్రీనివాస్, మార్కెట్ అధికారులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

**కేసముద్రం, మే 3, ప్రభాతవార్త**



కేసముద్రంకు చెందిన కాంగ్రెస్‌పార్టీ మీజీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొండేటి కళ్యాణ్ ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్థికసాయమందించినట్లు ఆపార్టీ మండల అధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.16వేలు అందజేసినట్లు తెలిపారు. తనతో పాటు సాయమందించిన వారిలో వేం నరేందర్‌రెడ్డి, మురళినాయక్, బండారు వెంకన్న, అల్లం నాగేశ్వర్‌రావులు ఉన్నట్లు తెలిపారు. నాగరాజు, అయూబ్‌ఖాన్ పాల్గొన్నారు.

## బొల్లెపెల్లిలో పట్టపగలే చోరీ

**గూడూరు, మే 3, ప్రభాతవార్త**

మండలంలోని బొల్లెపెల్లి గ్రామంలో పట్టపగలే దొంగలు స్వైరవిహారం చేసారు. తాళాలు వేసి ఉన్న ఐదు ఇళ్లల్లో చొరబడి నగదు, బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లారు. ఈ సంఘటన బుధవారం జరిగింది. నర్సంపేటలో జరిగిన ఓ వివాహ వేడుకకు ఇళ్లకు తాళాలు వేసి వెళ్లగా మిట్ట మధ్యాహ్న సమయంలో దొంగలు ఈ చర్యకు పాల్పడ్డారు. గ్రామానికి చెందిన గోపు ఉపేందర్‌రెడ్డి, గోపు వెంకట్‌రెడ్డి, కంది యాకుబ్‌రెడ్డి, తంగళ్లపల్లి లలిత, చాడ నారాయణరెడ్డిల ఇళ్లల్లోకి తాళాలు పగలగొట్టి చొరబడిన దొంగలు కొందరి ఇళ్లల్లో నగదు, మరి కొందరి ఇళ్లల్లో బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లారు. మొత్తం నాలుగు తులాల బంగారంతో పాటు రూ.లక్ష చోరీకి గురైనట్లు తెలుస్తున్నది. చోరీ సమాచారం అందుకున్న గూడూరు సిఐ యాసిన్, ఎస్ఐ రాణాప్రతాప్ గ్రామానికి వెళ్లి విచారణ చేపట్టారు. ఫింగర్‌ప్రింట్స్, క్లూస్ టీంలను కూడా రప్పించినట్లు తెలిసింది. కాగా పోలీసులు చూపించిన అనుమానితుల ఫోటోల ఆధారంగా స్థానికులు ఒకరిని గుర్తించినట్లు తెలిసింది. ద్విచక్రవాహనంపై తిరిగిన ఇద్దరు వ్యక్తులే ఈ చోరీకి పాల్పడినట్లు స్థానికులు తెలిపారు. ఇటీవల మండల కేంద్రంలో ఈ పగటి దొంగతనాలు చోటు చేసుకోగా బుధవారం బొల్లెపెల్లి గ్రామంలో ఏకంగా ఐదు ఇళ్లల్లో దొంగలు చోరీకి పాల్పడిన సంఘటన ఉలికిపాటుకు గురి చేసింది. ఇదిలా ఉండగా చోరీ సంఘటనలో బంగారం, నగదు ఎంత పోయిందన్నది బాధితుల నుండి తమకు ఫిర్యాదులు అందిన తర్వాతనే స్పష్టంగా చెప్పగలమని సిఐ యాసిన్ తెలిపారు. చోరీ సంఘటనలపై సీరియస్ ధృష్టి సారించనున్నట్లు తెలిపారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పెద్ది

**దుగ్గొండి, మే 3, ప్రభాతవార్త**

మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన సుద్దపెల్లి రాజిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మృతుడి కుటుంబాన్ని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గురువారం పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో స్థానిక సర్పంచ్ పల్లాటి భవాని కేశవరెడ్డి, ఆరెల్లి వీరేషం, రాజు పాల్గొన్నారు.



# కార్యకర్తలు కారు మీరందరు బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు

## వరంగల్ తూర్పు ఆత్మీయ సమ్మేళనంతో మంత్రి వరాల జల్లులు

## సమ్మేళనానికి వేలాదిగా తరలివచ్చిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

## ఓటమెరుగని నాయకుడు నన్నపునేని

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు





ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:
వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని 35వ డివిజన్‌లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, తూర్పు శాసన సభ్యులు నరేందర్ విచ్చేయగా స్థానిక కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీన్ అధ్యక్షతన జరిగిన ఈ సమ్మేళనానికి భారీ సంఖ్యలో కార్యకర్తలు, మహిళలు బతుకమ్మలతో బోనాలు ఎత్తుకొని కోలాటాలు, కుర్మ కళాకారుల డప్పు వాయిద్యాలతో బ్రహ్మాండమైన ఊరేగింపుగా సభాస్థలి వరకు పూల వర్షం కురిపిస్తూ మంత్రి దయాకర్‌రావు, ఎమ్మెల్యే నరేందర్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ గీసుకొండ వద్ద నిర్మాణం చేపడుతున్న మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో మరికొన్ని కంపెనీలు ఏర్పాటు కానున్నట్లు ఆయన తెలిపారు. వరంగల్ నుంచి టెక్స్‌టైల్ పార్క్‌క వరకు వెళ్లేందుకు రవాణా సౌకర్యం ఏర్పాటు చేస్తానని టెక్స్‌టైల్ పార్క్‌కు విధుల్లోకి వెళ్లేందుకు, తిరిగి ఇంటికి సురక్షితంగా చేరుకునేందుకు వీలుగా ఉదయం, సాయంత్రం వరంగల్ నుంచి బస్సులను అందుబాటులోకి తెస్తామని అన్నారు. కార్యక్రమంలో భాగంగా తూర్పు నియోజకవర్గంపై మంత్రి ప్రధానమైన వర్గాలను కురిపిస్తున్నప్పుడు ఎమ్మెల్యే నరేందర్‌తో సహా సభికులు హర్షాధ్వానాలు వ్యక్తం చేశారు. అలాగే మీ అభిమాన నాయకుడు, నా తమ్ముడు వరంగల్ తూర్పు నరేందర్ అంటూ ఆప్యాయంగా సంబోధించారు. డివిజన్ స్థాయిలో ఇంత భారీగా జనం రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యంగా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పతకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రధానంగా మంత్రి బిజెపిపై ధ్వజమెత్తారు. బిజెపి మాటలు బ్రోకర్ మాటలుగా విరుచుపడ్డారు. వారే ధరలు పెంచి తగ్గించాలంటూ ఆందోళన చేయడం బిజెపి నాయకులకు సిగ్గుండాలని చురకంటించారు. కాంగ్రెస్ ఏనాడో కనుమరుగై పోయిందని ఎద్దేవా చేశారు. తొమ్మిదేళ్ల క్రితం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో తాను, చంద్రబాబునాయుడు, నరేంద్రమోదీ ముగ్గురమే కూర్చొని ఉన్న సందర్భంలో జరిగిన సంభాషణను మంత్రి ఈ సందర్భంగా ఉదహరించారు. అప్పుడే మోది గ్యాస్ ధరల పెంపుపై మాట్లాడుతూ రూ.400 ఉన్న ధరను రూ. 200 చేస్తానని చెప్పారని దయాకర్‌రావు గుర్తు చేశారు. ఆయన ప్రధానమంత్రి పీఠం ఎక్కాక రూ.1200 పైగా ధరను పెంచినట్లు విమర్శించారు. వచ్చే నెలలో కొత్తగా పెన్షన్లను కూడా మంజూరి చేయనున్నట్లు దయాకర్‌రావు పేర్కొన్నారు. నా అభిమాన నాయకులు ఇద్దరే నా 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఇద్దరే అభిమాన నేతలు. వారిలో ఒకరు ఎన్టీఆర్ కాగా, మరొకరు కేసిఆర్. పేదోళ్ల తిండి గురించి రూ. 2 కే కిలో బియ్యం పథకం తెచ్చింది ఎన్టీఆర్ అయితే పటిష్టమైన పథకాలతో పేదలకు అండగా నిలుస్తున్నది కేసిఆర్. అలాగే తూర్పులో అభివృద్ధి పట్టుదల మనిషిగా ఉన్న ఎమ్మెల్యే నరేందర్‌ను కూడా కాపాడుకోవాలని ఆయన అన్నారు. ఎమ్మెల్యే నరేందర్ గృహలోఖ్మి పతకం కింద తూర్పుకు మంజూరైన ఇండ్లు కాకుండా ఇంకా ఎక్కువ సంఖ్యలో కావాలని అడుగుతున్నిరని మంత్రిని కోరగా తప్పకుండా నరేందర్‌ని కోరిన విధంగా ఎక్కువ సంఖ్యలో ఇచ్చేందుకు ముఖ్యమంత్రితో మాట్లాడి ఒప్పించి మంజూరి చేసినఆతనని ఎమ్మెల్యే వినతులకు మంత్రి సానుకూలంగా స్పందించారు. కాంగ్రెస్ పాలనలో వేలాది మంది ఉపాధి చూపిన వరంగల్ ఉన్న భారీ పరిశ్రమ ఆజంజాహి మిల్లు మూతపడింది. ఇక్కడ ఇప్పుడు పరిశ్రమలు లేకపోవడంతో యువకులకు ఉపాధి కరువైందని మంత్రి దయన్నా! మీరు పెద్ద మనసుతో తూర్పులో రెండు పరిశ్రమలు ఏర్పాటచ్చేలా చూడాలి ఇక్కడి తమ్ముళ్లకు, చెల్లెళ్లకు ఉపాధి కల్పించాలంటూ ఎమ్మెల్యే నరేందర్ మంత్రిని వేడుకోగా అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి వెనువెంటనే సభా వేదికపై మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో పది నుంచి 25వేల వరకు ఉద్యోగాలు కల్పిస్తానంటూ హామి ఇవ్వడం పట్ల ఎమ్మెల్యే నరేందర్ మంత్రికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, వివిధ శాఖల చైర్మన్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్వచ్ఛసర్వేక్షన్ గ్రామీణ పోటీల్లో జిల్లా అత్యుత్తమ ప్రతిభ చూపాలి

– సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :
స్వచ్ఛసర్వేక్షన్ గ్రామీణ-2023 పోటీల్లో జనగామ జిల్లా అత్యుత్తమ ప్రతిభ చూపాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సూచించారు. దేశవ్యాప్తంగా భారతప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షన్-2023 పారిశుద్ధ్య వసతుల కల్పన, ప్రజల భాగస్వామ్యం, పారిశుధ్య ప్రగతి అనే అంశాలపై గ్రామస్థాయి తనిఖీ బృందాలు రానున్న సందర్భంగా జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవో, ఎంపీవో, ఏపీఎం, ఎంపికచేయబడిన వీవోఏలను బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎస్ఎస్‌జి-2023 పర్యవేక్షణ, నిర్వహణ, క్షేత్రస్థాయిలో తుదిమెరుగులు దిద్దుటలో అంశాలు వాటిని పూర్తిచేయుటకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించేందుకు గాను ప్రత్యేక అవగాహన సమీక్ష సమావేశంను బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ ప్రపుల్‌దేశాయ్ అధ్యక్షత వహించగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో ఓడీఎఫ్ పీడబ్ల్యూఎస్ మోడల్‌కి సంబంధించిన ప్రతీ అంశం తడిపొడి చెత్త నిర్వహణ, ఇంకుడుగుంతలు, పారిశుధ్యం, ఐఈసి పేయింటింగ్స్, తదితరాలు ఉండాలని, పీర్ వెరిఫికేషన్ ని ఎంపీవో టీమ్ లీడర్‌గా, ఎంపీడీవో



మార్గనిర్దేశంలో పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడినడ, సీఈవో వసంత, డీపీవో రంగాచారి, ఎస్‌బీఎం డీసీ కర్ణాకర్, డీఎల్‌పీవోఎస్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి 8వరకు బ్రహోత్సవాలు

నర్సింహులపేట, మే 3, ప్రభాతవార్త
నేటి నుండి 8వ తేది వరకు లక్ష్మీనర్సింహస్వామి బ్రహోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ గౌతహరెడ్డి తెలిపారు. బుధవారం శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి సేవాసమితి సభ్యులు బండి రమేష్, దాసరోజు శేష యాకుబ్‌రెడ్డి, ప్రైమ్ కుమార్, ఎరనాగి కిషోర్‌తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ....కపిలగిరి పర్వతంపై కొలువుతీరిన శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి,చెంచు లక్ష్మి,ఆదిలక్ష్మి అమ్మవార్ల బ్రహోత్సవాలకు భక్తులకు కావల్సిన అన్ని వసతులతో కూడిన ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు.

# ఆయిల్ ఫామ్ తోటల పెంపకంపై రైతులకు శిక్షణ



ఏటూర్‌నాగారం, మే 3, ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని ఎక్కెల ఆర్టీ కల్చర్ నర్సరీ ట్రైనింగ్ సెంటర్ నందు ఆయిల్‌ఫామ్ తోటల పెంపకం కోసం 10 ఎకరాల్లో ప్లాంటేషన్ ప్రారంభోత్సవంలో భాగంగా బుధవారం పీవో అంకిత్ ఆయిల్ ఫామ్ మొక్కను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ మరియు మామిడి తోటల సాగు పద్ధతిపై గిరిజన రైతులకు ప్రదర్శన మరియు శిక్షణ కోసం ఈ ఆయిల్ ఫామ్‌ను రూపొందించాలని పిహెచ్‌ఓను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఓ దామోదర్ స్వామి, పీహెచ్‌ఓ రమణ, ఎస్‌ఓ రాజ్ కుమార్, భారతి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన వరంగల్ మేయర్

## మేడే సందర్భంగా రూ.వెయ్యి పెంపుపై హర్షం



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:
ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే కానుకగా పారిశుద్ధ్య కార్మికులకు రూ.వెయ్యి పెంచడంపై హర్షం వ్యక్తం చేస్తు ముఖ్యమంత్రి కేసిఆర్‌కు గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పారిశుద్ధ్య కార్మికులకు వేతనంతో రూ.వెయ్యి పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల కార్మికుల పక్షాన గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ తరుపున మంగళవారం రోజున నూతన సచివాలయంలో ముఖ్యమంత్రి కేసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. జారి చేసిన వేతన పెంపు ఉత్తర్వుల వల్ల వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలో మూడు వేల మంది పారిశుద్ధ్య కార్మికులకు లబ్ది చేకూరుతుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్‌కు ధన్యవాదాలు తెలియజేసిన వారిలో మేయర్ తనయుడు, బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు గుండు విజయ్‌రాజ్ ఉన్నారు.

# గీత కార్మీకులకు బీమా కల్పించడం హర్షనీయం

నర్సింహులపేట, మే 3, ప్రభాతవార్త
గీతా కార్మీకుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచకుని ముఖ్యమంత్రి కేసిఆర్ గీతా కార్మీకులకు రూ.5లక్షల భీమా కల్పించడం హర్షనీయమని ఎంపిపి టేకుల సుశీలయాదగిరిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పెద్దనాగారం గ్రామంలో గీతా కార్మీకుల ఆధ్వర్యంలో కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పులి చింతల కలమ్మ,పిఏసిఎస్ వైస్ చైర్మెన్ బొబ్బ సంజీవరెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు గంజి వీరస్వామి, విక్రమ్,సీతారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

